తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
24 మార్చి 2026
పేజీలు - 8
Follow :



## పేరుకే మహిళ ప్రజా ప్రతినిధులు

- పెత్తనమంతా మహిళా ప్రజా ప్రతినిధుల భర్తలదే?

**స్టేషన్ ఘనపూర్, మార్చి 23 ( జనం సాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీతో పాటునియోజ కవర్గంలోని అన్ని గ్రామాల్లో రిజర్వేషన్ల ప్రకారం అన్ని గ్రామాల్లో పోటీ చేసి మహిళా ప్రజా ప్రతినిధులు ఎన్నుకోబడ్డారు. కొన్ని గ్రామాల్లో చదువుకున్న మహిళా ప్రజా ప్రతినిధులు ఉండడం వల్ల ప్రభుత్వ కార్యాలయాలు తిరుగుతూ పనులు చేస్తున్నప్పటికీ, కొందరు మహిళా ప్రజా ప్రతినిధులు కార్యాలయాలకు వెళ్లలేక మహిళ ప్రజాప్రతినిధుల భర్తలు కార్యాలయాల చుట్టు తిరుగుతూ పనులు చేయించుకుంటున్నారు. గ్రామాల్లో మహిళా ప్రజా ప్రతినిధుల ఇంటికి సమస్యలపై వెళ్తే వారు సమాధానం చెప్పలేక మా సార్ వచ్చాక కలవండి అని చెప్తున్నారని ప్రజలు చెప్పుకుంటున్నారు ఏదిఏమైనప్పటికీ మహిళా ప్రజా ప్రతినిధులు సమావేశాలు, ప్రారంభోత్సవా లకే పరిమితం కాకుండా రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకొని వారే స్వత హాగా వార్డులు తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరిస్తే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు, పెండింగ్ ఫైళ్లను తక్షణమే పరిష్కరించాలి

- అన్ని వసతి గృహాలలో పక్కాగా కామన్ డైట్ మెనూ పాటించే విధంగా ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలి
- షెడ్యూల్ ప్రకారం విద్యార్థిని విద్యార్థులు, వంట సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**మహబూబాబాద్ బ్యూరో, మార్చి 23(జనం సాక్షి):** కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ అన్ని విభాగాల జిల్లా అధికారులు, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, క్రిష్ణవేణి లతో కలిసి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ స్వయంగా లిగూగుల్ మీట్‌లి ద్వారా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులు తీసుకొని వారి యొక్క వినతులను సవివరంగా విని సంబంధిత విభాగాల అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెండింగ్ ఫైళ్లను, ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి తక్షణమే క్లియర్ చేయాలని, కార్యాలయాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు జవాబుదారీ తరంగా ఉంటూ సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన వసతి గృహాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పిల్లలతో కలిసి బ్రేక్ ఫాస్ట్ ,భోజనం, డిన్నర్ చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే వెంటనే పరిష్కరించాలని తెలిపారు.ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దారులు, కచ్చితంగా వసతి గృహాలను తనిఖీ చేసి, కామన్ డైట్ మెనూ, త్రాగునీరు, దుస్తులు, తదితర సౌకర్యాలను కచ్చితంగా తనిఖీ చేయాలని, వసతి గృహాలలో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేసి అందుకు సంబంధించిన "కీ "సంబంధిత అధికారి వద్ద ఉంచుకోవాలని సూచించారు. ప్రతి మెనూ గూగుల్ ఫోటో, జియో ట్యాగింగ్, తెప్పించుకోవాలని, షెడ్యూల్ ప్రకారం ఆర్బిఎస్కే, వైద్య క్యాంపుల ద్వారా పిల్లలకు భోజనం సిద్ధం చేసే సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లో ఫుడ్ పాయిజన్ కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు. ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన ఆవుల పద్మ తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినదని అధికారులు తెలియజేయగానే తమకు ఉన్న పాత ఇల్లును కూల్చివేశామని కానీ ఇప్పుడు అది వేరే స్టేజీ లో ఉందని మంజూరు చేయలేదు మిగతా 10లో..

# బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీలకు సరిపడా నిధులు కేటాయించాలి



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 23(జనంసాక్షి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ త్రివేణి యూనియన్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, కు రూ.18,000 ల వేతనం పెంచాలి. ఇతర సమస్యల పరిష్కారం కోసం ఐసిడిఎస్ కు సరిపడా నిధులు కేటాయించాలి అని,ఎన్ఐపి చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలిఅని,2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలి అని,ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలి అని,మార్చి 16 నుండి ఒక పూట బడిని నిర్ణయించాలి అని,టీచర్స్, హెల్పర్స్ ఇద్దరికి ఒకేసారి మే నెలంతా సెలవులు ఎలాంటి ఆటంకాలు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ గత 50 సంవత్సరాల నుండి పేద ప్రజలకు సేవలందిస్తున్నారు అని,వీరంతా మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందినవారే అత్యధికులున్నారు అని అన్నారు. నేటికీ వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారు అని,ఈ సందర్భంగా గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది అని,అనంతరం వచ్చిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అంగన్వాడీల టీచర్స్, హెల్ఫర్కు రూ.18,000ల వేతనం పెంచుతామని, పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని తెలియజేశారు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటింది అని,ఈ కాలంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది అని,అయినా నేటికి వేతనాలు పెంచలేదు అని వాపోయారు. 24 రోజుల సమ్మె వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, మిని టీచర్స్ ఎరియర్స్, పిఆర్సి ఎరియర్స్ తదితర డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉండటం వల్ల అంగన్వాడీ ఉద్యోగులు మిగతా 110లో..



## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లాలో పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంచుతూ విద్యుత్ ఖర్చులను తగ్గించుకునేందుకు ప్రతి కుటుంబం ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో రెడ్కో, విద్యుత్తు శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన యోజన ప్రచార రథాన్ని, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం గృహ వినియోగదారులకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా గృహాలపై సౌర విద్యుత్ ఫలకాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తుందని తెలిపారు 1 కిలోవాట్ నుండి మిగతా 10లో..

# ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టండి

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి




**హనుమకొండ ప్రతినిధి మార్చి 23 (జనంసాక్షి) :** కళాశాలలో యూనివర్సిటీ లలో ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టాలని విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ రామచంద్రం అన్నారు ,సోమవారం కాకతీయ యూనివర్సిటీలో భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో మార్నింగ్ 6:30 ని 2కె వాక్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ రామచంద్రం కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ డీన్ గాదే సమ్మయ్యసిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గాదే ప్రభాకర్ రెడ్డి కాకతీయ యూనివర్సిటీ సీఐ రవికుమార్ ఎస్సై కళ్యాణ్ కుమార్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు చెన్నూరి సాయి కుమార్ బిరెడ్డి జస్వంత్ ఉపాధ్యక్షులు మల్లేష్ నాగరాజ్ పవన్ సురాజ్ ఉదయ్ మధు నరేందర్ పవన్ కుమార్ రణదీప్ చరణ్ వివేక్ సన్నీ రాహుల్ శ్రీకాంత్ సందీప్ సాయి అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# తండాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** తండాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్, పత్తి నాయక్ తండ గ్రామ సర్పంచ్ జాటోత్ పట్నీలు అన్నారు. మండలంలోని పత్తినాయక్ తండా గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈ జీఎస్ నిధులు రూ.5 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని సీసీ రోడ్డు నిర్మాణాన్ని ఎమ్మెల్యే దొంతి సహకారంతో చేపడుతున్నట్లు తెలిపారు. తండాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని గత ప్రభుత్వం మాటలకే పరిమితమైందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, అమీనాబాద్ గ్రామ సర్పంచ్ దార రంజిత్, భూక్య హనుమ, ఉప సర్పంచ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, మాజీ సర్పంచ్ జాటోతు స్వామి నాయక్, దారావత్ రాములు నాయక్, ఉప సర్పంచ్ శక్రు నాయక్, పత్తినాయక్ తండ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రవి నాయక్, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భగత్ సింగ్‌కు సిఐటియు ఘన నివాళి



**నడికూడ,(జనంసాక్షి):** నడికూడ మండల కేంద్రంలో సోమవారం రోజున భగత్ సింగ్ 95వ వర్ధంతి పురస్కరించుకొని సిఐటియు ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ పల్లె రామన్న మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయ సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. భారత స్వతంత్ర పోరాటంలో అతి చిన్న వయసులో బ్రిటిష్ వారి దాస్య శృంకాల నుండి విముక్తి కోసం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ నవ్వుతూ ఉరికంభం ఎక్కారని ఆయన గుర్తు చేశారు. ఒక దేశం మరొక దేశాన్ని, ఒక మనిషి మరొక మనిషిని దోపిడీ చేయని సమాజం నిర్మాణం కావాలని ఆకాంక్షిం చారని వారి ఆశయ సాధనకు పోరాడడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, యుగంధర్, మారబోయిన సురేందర్, కుమ్మరి సాంబయ్య, కడవెండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డును తవ్వి దారి లేకుండా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- తిరిగి పక్కా రోడ్డును నిర్మించాలి
- ఉరుసు ప్రజల నిరసన, ధర్నా



**వరంగల్ ఈస్ట్, మార్చి 23 (జనంసాక్షి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 40 డివిజన్ ఉరుసు బైపాస్ రోడ్డు నుండి ఉరుసు గ్రామానికి వెళ్లే రోడ్డును 15 రోజుల క్రితం అక్రమంగా అర్ధరాత్రి తవ్వి రోడ్డు లేకుండా చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని ఉరుసు గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎక్కడైతే రోడ్డున ధ్వంసం చేశారో అక్కడ వారు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా ఉరుసు బైపాస్ రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఉరుసు గ్రామ ప్రజలు మాట్లాడుతూ రోడ్డును అక్రమంగా తవ్వి దారి లేకుండా చేసిన వారిపై తాము మున్సిపల్ అధికారులకు మిల్స్ కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఏఈకి సమస్య చెబితే నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆరోపించారు. అంతేకాకుండా స్థానిక కార్పొరేటర్ కూడా ఈ సమస్యపై పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం రాకపోకలు జరిగే ఈ దారిలో కందకం తీసి రాకపోకలకు ఆటంకంగా వ్యవహరించిన వారిని కఠినంగా శిక్షించాలని వెంటనే ఈ రోడ్డును మరమ్మతులు చేసి పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలని ఈ సందర్భంగా గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బత్తిని అఖిల్, కుమ్మర సంఘం నాయకుడు ఆవునూరి రామ్మూర్తి, పూజారి విజయ్, ఆవునురి ఆనందం, బత్తిని నవీన్, ఐలేశం, నాగరాజు, రాజేష్, మాచర్ల సాయిచంద్, రధారపు శ్రీను, ఆవునూరి రాజు, భాస్కర్, చల్పూరి రమేష్ ,రమ, మంజుల, మాధవి, కళ పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 10 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

**నడికూడ, మార్చి 23 (జనంసాక్షి):** మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. నడికూడ మండలంలోని వరికోల్ గ్రామంలో దొగ్గల సునీల్ తల్లి కోమల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2012 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ కి చెందిన సునీల్ తో కలిసి చదువుకున్న అతని స్నేహితులు 11 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి మిత్రునికి తోడుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి సంపత్, రామంచ విష్ణు, తవిటి సురేష్, చింతల రజనీకాంత్, పకిడే శివాజీ, చింతల రాజు, గోల్కొండ ప్రగత్ పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

## చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత క్రిష్ణ చైతన్య



**చెన్నారావుపేట, మార్చి 23 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి సహాయ నిది నిరుపేద ప్రజలకు వరం లాంటిదని చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత క్రిష్ణ చైతన్య అన్నారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన కోరె కార్తీక్ కు రూ.1 లక్ష, తాల్లపెల్లి నర్సయ్య గౌడ్ కు రూ.16 వేలు, ముదురుకోళ్ల రజిత కు రూ.23 వేల చెక్కులు సీఎం రిలీఫ్ ఫండ్ కింద నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మంజూరయ్యాయి. ఆ చెక్కులను బాధిత కుటుంబా లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కుండె కుమార స్వామి, మెంతుల రమేష్, వార్డు సభ్యులు, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షు లు లక్క రాజు, మాచర్ల ఎల్లగౌడ్, ఈసంపెల్లి ఐలయ్య, కొమ్ముల పూలమ్మ, ఎడ్ల రాజిరెడ్డి, పాల్గొన్నారు.

# రోడ్డును తవ్వి రాకపోకలు బంద్ చేసిన వారిపై మున్సిపల్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు



**వరంగల్ ఈస్ట్, మార్చి 23 (జనంసాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 40 డివిజన్ లో గత 15 రోజుల క్రితం ఉరుసు బైపాస్ నుండి ఉరుసుకు వెళ్లే దారిలో రోడ్డుకు అడ్డంగా కందకం తీసి రాకపోకలు బంద్ చేసినందుకు సంబంధిత దుండగులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో 40 డివిజన్ ప్రజలు తయారు చేశారు. రోడ్డును పునర్ నిర్మించడం లో భాగంగా సంబంధిత మున్సిపల్ ఏఈ నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఈ సందర్భంగా తాము ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. రోడ్డును మరమ్మతులు చేయడమే కాకుండా రాకపోకలు జరిగేలా వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో డివిజన్ ప్రజలు బత్తిని అఖిల్, ఆవునూరి రామ్మూర్తి, పూజారి విజయ్, ఆనందం, నవీన్, ఐలేశం, నాగరాజు, రాజు, సాయిచంద్, పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే సేవా భావాన్ని అలవర్చుకోవాలి

**ఉపసర్పంచ్ సుధీర్**



**కాళేశ్వరం , (జనంసాక్షి):** జయశంకర్ భూపాల పల్లి జిల్లా మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకంలో భాగంగా కాళేశ్వరం గ్రామం పంచాయతీ పరిధిలో ఏడు రోజుల క్యాంపు కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మాధవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ అధ్యక్షత వహించగా కాళేశ్వరం గ్రామ ఉపసర్పంచ్ సుధీర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశనుండే సామాజిక స్పృహ అలవర్చుకోవాలని క్రమశిక్షణ నైతిక విలువలు పెంపొందించుకోవాలని సూచించారు. సామాజిక బాధ్యతలు కలిగి పెద్దవాళ్ళను గౌరవించాలని , పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు సూచించారు. అపరిశుభ్రత వలన కలిగే నష్టాలను ప్రజలందరికీ తెలియజేయాలని , ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే అనర్థాల గురించి అందరికీ అవగాహన కలిగిస్తూ ప్రజలను చైతన్య పరచాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలేశ్వరం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు రేవల్లి రాకేష్ , ఇమ్రాన్ , రాజశేఖర్‌లు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో కాళేశ్వరం పంచాయతీ పరిధిలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఏర్పాటు చేసినందుకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కు అభినందనలు తెలియజేస్తూ , వాలంటీర్లకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ జన్ను విజయకుమార్ కార్యక్రమ అనంతరం అతిథులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బోథ్ ఎమ్మెల్యే కృషి ఫలితం
# బోథ్‌కు ఫైర్ స్టేషన్ మంజూరు



**నెరడిగొండ (జనంసాక్షి) :** గత సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదిన రాష్ట్ర డీజీపీ కి బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ బోథ్‌లో ఫైర్ స్టేషన్ మంజూరు చేయాలని లేఖ రాయడం జరిగిందని,కానీ మంజూరు కాకపోవడంతో ఇటీవల నేరడిగొండ మండలంలోని బోరిగాం గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో 5 ఇండ్లు తగలబడిన విషయాన్ని ఊటంకిస్తూ మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశంలో బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ బోథ్ లో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని సమస్యను లేవనేత్తి మంజూరు చేయాలని కోరడంతో పాటు రాష్ట్ర డీజిపి ని మరోసారి ప్రత్యేకంగా వారి కార్యాలయంలో కలిసి ఫైర్ స్టేషన్ అవస్యకతను తెలియజేసిన ఫలితంగా నేడు ఫైర్ స్టేషన్ మంజూరు చేయించడం జరిగిందని,ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే ని పేదల పక్షపాతి అని అభినందిస్తు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేషనల్‌కి సెలెక్ట్ అయిన జనగామ జిల్లా విద్యార్థులు




**జనగామ ప్రతినిధి, మార్చి 23 (జనంసాక్షి):** పారా టైక్వాండో ఛాంపియన్షిప్లో జనగామ జిల్లాకు చెందిన అబ్బాస్ టైక్వాండో అండ్ బాక్సింగ్ అకాడమీ విద్యార్థులు పాల్గొని స్టేట్ లెవెల్‌లో మెడల్స్ సాధించి నేషనల్ కి సెలెక్ట్ కావడం జరిగింది. గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులు జి. చరణ్, బి. నిఖిల్, బానోతు స్నేహ, బానోతు శ్రేయ, సిద్దు, వివిధ కేటగిరిలో సెలెక్ట్ కావడం జరిగింది. కోచ్ ఎండి అబ్బాస్ మాట్లాడుతూ ఈనెల 28, 29 కర్ణాటకలో నేషనల్ లెవెల్ లోకి జనగామ పారా టైక్వాండో విద్యార్థులు సెలెక్ట్ కావడం జరిగింది. ఇంకా ఎవరికైనా ఫారా టైక్వాండో నేర్చుకోవాలని ఇంట్రెస్ట్ ఉన్న అంగ వైకల్యంతో బాధపడుతూ ఉన్న విద్యార్థులకి ఉచితంగా శిక్షణ ఇస్తానని, తెలియజేశారు. నాకు నా విద్యార్థులకి సపోర్టుగా ఉన్న మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని తెలియజెశారు.

## మొక్కజొన్న కొనుగోలు
# కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి
### బీజేపీ సీనియర్ నాయకుడు బానోత్ భాస్కర్ నాయక్



**గూడూరు, (జనంసాక్షి):** గూడూరు మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రా లను వెంటనే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని బీజేపీ సీనియర్ నాయకులు బానోత్ భాస్కర్ నాయక్ అన్నారు. ఈసందర్భంగా బానోత్ భాస్కర్ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ మొక్కజొన్న పంట చేతికి వచ్చాక, మండలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవటం రైతులు ఆవేదనకు గురవుతు న్నారని, రైతులు అరుకాలం శ్రమించి కష్టపడి పంటను పండిస్తే,ఇటీవల వచ్చిన గాలి దూమరానికి మొక్కజొన్న పంటలు నెలకొరిగయని,ఆ ఇబ్బందుల్లో రైతులు ఒక పక్క సతమాతమవుతుంటే, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిం చకపోవడంపై రైతులు ఆందోళనలు చెందుతున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు.ఓ పక్క ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులకు మద్దతు ధర లభిస్తుందని,వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని అయన ఆశభావం వ్యక్తం చేశారు.ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించినప్పటికి కొనుగోలు కేంద్రాలు జాప్యం చేయటంలో రైతులు ప్రైవేట్ వ్యక్తులకు,మధ్య దళారులకు తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరతో అమ్మిన సకాలంలో డబ్బులు చెల్లించడం లేదని,రైతుల కష్టాలను గుర్తించి మండల వ్యవసాయ అధికారులు వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# గృహలక్ష్మి లబ్ధిదారులను ఆర్థికంగా ఆదుకోండి



**నడికూడ, (జనంసాక్షి):** గత ప్రభుత్వంలో బలహీన వర్గాలకు గృహలక్ష్మి పథకం కింద మంజూరైన ఇళ్లను ప్రస్తుత ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ వర్తింపజేసి తమను ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతూ నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన గృహలక్ష్మి లబ్ధిదారులు సోమవారం రోజున గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ను ప్రజావాణిలో కలిసి వేడుకున్నారు. ఈ సందర్భంగా గృహలక్ష్మి లబ్ధిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తమకు గృహలక్ష్మి ఇండ్లను మంజూరు చేశారని, ఆ భరోసాతో మేము ఇండ్లు నిర్మించుకున్నామని కానీ ఇప్పటివరకు దానికి సంబంధించిన బిల్లులు మంజూరు కాలేదని దీంతో మేము అందరం ఆర్థికంగా నష్టపోయి మనోవేదన గురవుతున్నామని తెలిపారు. గృహలక్ష్మి లబ్ధిదారులైన తమకు ఇందిరమ్మ ఇండ్ల స్కీం వర్తింపజేసి తమను ఆర్థికంగా ఆదుకోవాలని కలెక్టర్ ను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో లడే రాములు, చింపన్న ఆదిరెడ్డి, గంధం శ్రీను, రాగళ్ల మహేష్, బందెల రవీందర్, వాడికారి రాజన్న, దుబాసి శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## బోడ మాణిక్యం తండాలో
# సిసి రోడ్డు పనులు ప్రారంభం



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** మండలంలోని బోడ మాణిక్యం తండా గ్రామంలో సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ మండల కార్యదర్శి భూక్య మోహన్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య నర్సు నాయక్‌లు ప్రారంభించారు.మండలంలోని బోడా మాణిక్యం తండాలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈ జిఎస్ నిధులు రూ. 5 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. తండా ప్రజలకు మెరుగైన రోడ్డు సౌకర్యం కల్పించడానికే సిసి రోడ్డు పనులను చేపట్టినట్లు తెలిపారు. ఈ సిసి రోడ్డును గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు భూక్య ఉమ మోహన్ నాయక్, జినుకల కనకమల్లు, భూక్య మైబు సింగ్ రాథోడ్, హనుమ నాయక్, ఉప సర్పంచ్ సునీత వీరన్న, భూక్య సుమన్ నాయక్, నరసింహ నాయక్, వార్డ్ సభ్యులు రాజు, బోడ మంగ సుమన్, మోహన్ నాయక్, కందిగట్ల అనిల్, కన్నం సంజీవ, నరసింహ నాయక్, బోడ శ్రీను, బాల, కీమా, భూక్య శీను, రాజు నాయక్, పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలను నెరవేర్చాలి



**పరకాల, (జనంసాక్షి):** పరకాల పట్టణంలోని ప్రభుత్వ బాయ్స్ హై స్కూ ల్లో ఎస్ఎఫ్ఐ పరకాల మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ ఆధ్వర్య ంలో భగత్ సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం జీవితాన్ని సైతం త్యాగం చేసిన భగత్ సింగ్, సుఖదే వుల స్ఫూర్తితో విద్యార్థులు చదువులో రాణించాలని, సమాజ రుగ్మతలు సమస్యలపై పోరాడాలని అన్నారు. బ్రిటిష్ వలసవా దానికి వ్యతిరేకంగా వారి పోరాటమే మనకు స్ఫూర్తిదాయకమని, వారి స్ఫూర్తితో పెట్టుబడి దారీ విధానాలకు, విద్యా ప్రవేటీకరనకు వ్యతిరేకంగా విద్యార్థులంతా ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాయ్స్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సురేందర్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం
### ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ

**చెన్నారావుపేట, మార్చి 23 (జనంసాక్షి):** పౌష్టికాహారం తోనే ఆరోగ్యవంతంగా ఉంటామని ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ అన్నారు. సోమవారం మండలంలోని కాల్ నాయక్ తండ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తల్లులు పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాలు, గుడ్లు, ఆకుకూరలు, పప్పు దినుసులు ఎక్కువగా తీసుకోవాలని అలాంటప్పుడే ఆరోగ్యవంతంగా ఉంటామని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కుంద, జ్యోతి, ఆయాసాంకి, పాల్గొన్నారు.



# పండ్లు పంపిణీ చేసిన

## మాజీ ఎంపిటిసి గోనెల ఉపేందర్



స్టేషన్ ఘనపూర్, (జనంసాక్షి) : చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు జన్మదిన వేడుకలు ఆదివారం స్టేషన్ ఘనపూర్ మున్సిపా లిటీ 17వ వార్డు కౌన్సిలర్ పొన్నం స్వరూప రాజయ్య, మాజీ ఎంపీటీసీ గోనెల ఉపేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పొట్లపల్లి శ్రీధర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీధర్ రావు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గకేంద్రం లో ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్లు పంపిణీ చేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకు లు మాజీ ఎంపీటీసీ గోనెల ఉపేందర్ ముదిరాజ్, పొన్నం నాగరాజు ముదిరాజ్ ,రంజిత్ కుమార్, నీల పరశరాములు, మామిండ్ల శ్రీనివాస్ ,పందుగ అశోక్,మునిగేల రాజు, రమేష్ , మధు, పవన్, శ్రవణ్,వేముల రాము, పిట్టల చంద్రయ్యా,ఉరడి శ్రీను,అఖిల్,కుంభశీ మధు,నితిన్,శగా శివ, చెన బోయిన అనిల్,మహష్ పిట్టల హరీష్, ,పొన్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ పోటీలకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థి ఎంపిక



హనుమకొండ ప్రతినిధి (జనంసాక్షి) : హనుమకొండ సుబేదారిలోని కాకతీ య విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన విద్యార్థి ఆర్. అజయ్ సౌత్ జోన్ ఇంటర్ యూని వర్సిటీ కోకో పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు.కర్ణాటక రాష్ట్రంలోని దావనగిరి విశ్వవిద్యాలయంలో ఈనెల 25 నుండి 29 వరకు నిర్వహించనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కోకో పోటీలలో ఆర్. అజయ్ పాల్గొనను న్నారని ఆమె వెల్లడించారు. విద్యార్థి ఈ స్థాయిలో ప్రతిభ కనబరిచి విశ్వవిద్యాలయానికి, కళాశాలకు గౌరవం తీసుకురావడం తీసుకురావాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి విద్యార్థి కి అభినందనలు తెలియజేసి, పోటీలలో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించాలని ఆకాంక్షించారు. కళాశాల తరపున పూర్తి ప్రోత్సాహం అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా. ఎ.టి.బి.టి. ప్రసాద్ పాల్గొని విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యాపకులు , విద్యార్థులు కూడా అభినందనలు తెలియజేశారు.

## రామప్ప ఆలయ

## హుండీ ఆదాయం 7,92,128 రూ.లు

ములుగు/వెంకటాపూర్, (జనంసాక్షి): వెంకటాపూర్ మండలం లోని పాలంపేట గ్రామం లోని ప్రసిద్ధ దేవాలయం శ్రీ రామలింగేశ్వర స్వామి (రామప్ప దేవస్థానం) యొక్క హుండీలను 23 మార్చి 2026 సోమవారం రోజున ఉదయం 11 గంటలకు దేవస్థానం నందు అధికారుల సమక్షంలో విప్పి లెక్కించగా నోట్లు 6,89,040 రూపాయలు, నాణెములు 1,03,127 రూపాయలు మొత్తం 7,92,128 రూపాయలు వచ్చినవి.ఈ కార్యక్రమం లో ఈఓ కె.వెంకటయ్య,ఆలయ ముఖ్య అర్చకులు కె.హరీష్ శర్మ,అర్చకులు ఎం.ఉమశంకర్,గ్రామ సర్పంచ్ చల్లగొండ రాజు,కార్యదర్శి రేవతి, వెంకటాపూర్ మండలం ఆర్ఐ శ్రీవల్లి,పోలీస్ సిబ్బంది, శ్రీ భ్రమరాంభిక సేవ సమితి సభ్యులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి

- 25న పెగడపల్లిలో పోలీస్ మెగా మెడికల్ క్యాంప్
- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని, 25న పెగడపల్లిలో పోలీస్ మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ కోరారు. ఈ మేరకు సోమవారం ఎస్పీ మాట్లాడుతూ భూపాలపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 5వేల మంది గిరిజనులకు ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పోలీస్ మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భూపాల పల్లి పోలీస్ శాఖ తరుపున అడవి ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెగడపల్లి ఆశ్రమ పాఠశాలలో ఈ మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేద గుత్తికోయ గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టబడుతున్నట్లు చెప్పారు. ఈ మెగా మెడికల్ క్యాంప్‌లో హైదరాబాద్ యశోద హాస్పిటల్‌కు చెందిన స్పెషలిస్ట్ డాక్టర్ల బృందం, భూపాలపల్లి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వైద్యులు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ వైద్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్లు సహా సుమారు 30 మంది వైద్యులు పాల్గొంటారని తెలిపారు. పలిమెల,అడవి ముత్తారం, భూపాలపల్లి, మహాదేవపూర్, కాటారం మండలాల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది కూడా పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించనున్నట్లు పేర్కొన్నా రు. ఈ సందర్భంగా సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లు, మాజీ జడ్పీటీసీలు, గ్రామ పెద్దలు, ఆర్ఎంపీ డాక్టర్లు తమ గ్రామాల నుండి నిరుపేద గిరిజన ప్రజలను ఈ వైద్య శిబిరానికి తరలించి, వారికి వైద్య సేవలు అందేలా సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. వైద్య శిబిరంలో గుండె, మూత్రపిం డాలు, జనరల్ మెడిసిన్, స్త్రీ వ్యాధులు, కంటి, చర్మ, చెవి, ముక్కు, గొంతు, ఎముకలు, కీళ్ల నిపుణులు సేవలు అందించనున్నారని, అదనంగా రక్త పరీక్షలు, 2డి ఎకో, ఈసీజీ వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని, అవస రమైన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయ డం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ అధికారు లు, ప్రజా ప్రతినిధులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అన్ని వర్గాల ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు.

## అసెంబ్లీ బడ్జెట్ తీరుపై టీఆర్పీ నిరసన



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026 బడ్జెట్ తీరుపై జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో సోమవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్, జిల్లా, మండల నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2026 సంవత్సరానికి రూ. 3,24,234 కోట్ల బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిందని, రాష్ట్రంలో 136 బీసీ కులాలు ఉండగా, సుమారు 65శాతం జనాభా ఉన్న బీసీల కోసం కేవలం రూ. 12,511 కోట్లు మాత్రమే కేటాయించడం తీవ్ర అన్యాయమని విమర్శించారు. బీసీల జనాభా శాతాన్ని అనుసరించి కనీసం 51శాతం బడ్జెట్ కేటాయించాల్సి ఉండగా, ప్రభుత్వం కేవలం అంకెల గారడీతో ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. ఉద్యోగులు, పెన్షనర్ల జీతాలు చెల్లించడానికే పెద్ద మొత్తంలో నిధులు ఖర్చవుతున్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికైనా బీసీలకు తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సామల శ్రీలత, రేగొండ మండల మహిళా అధ్యక్షురాలు అనిత, నాయకులు బండి సునీల్, గండు కరుణాకర్, శ్రీకాంత్, జిలకర శ్రీను, శ్రీకాంత్, మదే సంతోష్, ఇనుగాల ప్రణీత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

నడికూడ, మార్చి 23 (జనంసాక్షి): హనుమకొండ జిల్లా నడికూడ మండలం రాయపర్తి గ్రామంలోని వాయుపుత్ర ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం రోజున ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు రాచమల్ల నరేష్ తెలిపారు. అధ్యక్షుడిగా రాచమల్ల నరేష్ తిరిగి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కోడెపాక రాజు, కోశాధికారిగా సురేష్, రాంపండు, ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు అనిల్, ఐలయ్య, జి. గణేష్, కె. విజయ్, నవీన్, ఎం. చంద్రమౌళి, కే. రమేష్, ఎండి యాకూబ్, కృష్ణంరాజు, జేమ్స్, పి. కుమార్, ఏ. శ్రీను, మాట్ల రాజు పాల్గొన్నారు.



## పంట మార్పిడితో రైతులకు లాభాలు



మల్లూర్, (జనంసాక్షి): పంట మార్పిడితో రైతులు అధిక దిగుబడి, లాభాలు పొందవచ్చునని, ఉద్యాన శాఖ అధికారి వై. మణి అన్నారు. మండలంలోని దుబ్బగట్టు గ్రామ శివారులో సోమవారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఉద్యాన పంటలపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాఖ అధికారి మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఉద్యాన పంటల సాగులో రైతులు అనుసరించాల్సిన మెలకువలు పంటల యాజ మాన్య పద్ధతుల గురించి వివరించారు. ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యాన పంటల సాగు ద్వారా రైతులు తక్కువ భూమిలో ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు. కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్ పామ్ వంటి ఉద్యాన పంటల సాగు ద్వారా మార్కెట్లో మంచి ధర లభించి రైతుల ఆదాయం పెరు గుతుందన్నారు. డ్రిప్ సాగు విధానాన్ని అనుసరించడం ద్వారా నీటి పొదుపు జరిగి పంటల ఉత్పత్తి పెరుగుతుం దని వివరించారు. రైతులకు డ్రిప్ వ్యవస్థ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వహణ పద్ధతులు నీటి పొదుపు ద్వారా పంటల ఉత్పత్తి పెంపు గురించి వివరించారు. అనంతరం తెలంగాణ ఉద్యాన మిషన్ పథకం కింద రైతులకు కూరగాయల మినీ కిట్లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి రామ్‌దాస్, ఆయిల్ పామ్ కంపెనీ డ్రిప్ కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులు శిక్షణ

## తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

### చెన్నారావుపేట ఇన్చార్జి ఎంపిడిఓ ఆయేషా పర్వీన్



చెన్నారావుపేట, మార్చి 23 (జనంసాక్షి): గ్రామాలలోని వార్డు సభ్యులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని చెన్నారావుపేట ఇన్చార్జి ఎంపిడిఓ ఆయేషా పర్వీన్ అన్నారు. సోమవారం చెన్నారావు పేట మండల కేంద్రంలోని రైతు వేదికలో అమీనాబాద్, బాపునగర్, బోడ మాణిక్యం తండా, జల్లి, కంది గడ్డ తండా, లింగగిరి, శంకరం తండా గ్రామాలలోని వార్డు సభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమా న్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు సభ్యులు తమ విధులు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి 2018 పంచాయతీ రాజ్ చట్టం పై శిక్షణ ఇవ్వడం జరుగుతుంద న్నారు. ఈ శిక్షణ ద్వారా గ్రామ అభివృద్ధిలో పాలకవర్గ సభ్యులు సంపూర్ణ భాగస్వామ్యం సాధ్యమవుతు ందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాస్టర్ ట్రైనర్లు గొడిశాల వికాస్ గౌడ్, బాదావత్ నిట్టు, సుధాకర్ లు వార్డు సభ్యులకు శిక్షణను ఇచ్చారు.

# భగత్ సింగ్ ఆశయబాటలో పయనిద్దాం

**ఎంసిపిఐయూ పిలుపు**

**బెల్లంపల్లి, (జనంసాక్షి):** భగత్ సింగ్ ఆశయ బాటలో నడుద్దాం అని ఎంసిపిఐయూ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం బెల్లంపల్లి పట్టణం లోని రామ టాకీస్ సెంటర్ వద్ద భగత్ సింగ్ విగ్రహానికి ఎంసిపిఐయూ నాయకులు పూలమా లలు వేసి ఘనంగా 95వ వర్ధంతిని నిర్వహిం చారు. ఈసందర్భంగా ఎంసిపిఐయూ జిల్లా కార్య దర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలను బద్దలు కొట్టడానికి, బ్రిటిష్ వాళ్ళను ఈదేశం నుండి తరిమి కొట్టడానికి, నూనూగు మీసాల చిన్న వయసులోనే రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ పార్లమెంటు పైన బాంబుల వర్షం కురిపించి చిరునవ్వులు చిందిస్తూ ఉరికొయ్యలను ముద్దాడుతూ ఇంక్విలాబ్ నినాదాన్ని దేశ యువతకు ప్రజలకు అందించి, యువతను విప్లవ బాటలో పయనించాలని, బానిసత్వాన్ని ఎదిరించాలని, బ్రిటిష్ వాళ్ళను ఈ దేశం నుండి పారద్రోలే వరకు విశ్రమించొద్దని నినదించిన, ప్రబోధించిన వీర కిశోరం, విప్లవ సింహం, యువతరానికి స్ఫూర్తి ప్రదాత భగత్




సింగ్ అన్నారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయిన ఆయన మరణం ఈదేశంలో విప్లవానికి శంఖారావాన్ని పూరించిందని, యువత రాన్ని మేల్కొలిపిందని, చైతన్యాన్ని రగిలించిందని, అన్ని వర్గాల ప్రజలను కదిలించిందని, ఎంతోమ ంది వీరులను, విప్లవకారులను ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వాములను చేసిందని, ఆనాటి అమరుల త్యాగ ఫలితమే ఈనాటి స్వాతంత్ర్యమని అన్నారు. నేడు అమరుల కలలు నెరవేరలేదని, అధికార మార్పు మాత్రమే జరిగిందని, తెల్లదొరలు పోయి నల్లదొరలు వచ్చారని, ప్రజల బ్రతుకుల్లో అనువంతైన మార్పు రాలేదని అన్నారు. పేదరికం, దోపిడి పోలేదని అన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగం, దున్నేవానికి భూమి, గిట్టుబాటు ధరలు, ఆడపిల్లల జీవితాలకు భద్రత ఇలా ఎన్నో సమస్య లు తీరే దారి కనుచూపుమేరలో కానరావడం లేదని అన్నారు. భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో యువత నడుము కట్టాలని, పిడికిలెత్తాలని, ఈ దోపిడి పాలనకు చరమగీతం పాడాలని, జనతా ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, షేక్ మహ్మద్, రాజేష్ పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ వేసవి ప్రత్యేక శిబిరం ప్రారంభం

**బెల్లంపల్లి, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ సర్వీస్ స్కీంలో భాగంగా సోమవారం ఏడు రోజుల వేసవి ప్రత్యేక శిబిరాన్ని బెల్లంపల్లి మండలంలోని లంబడితండా గ్రామంలో ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినే టర్లు ఎంఏ రేష్మ, గజెల్లి మోహన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. లంబడితం డా సర్పంచ్ సాగర్ల లక్ష్మణ్, గురిజాల సర్పంచ్ వంగ రామన్న, ఉప సర్పంచ్ రంగ ప్రశాంత్, బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం ప్రదీప్ కుమార్, మాజీ చైర్మన్ కారుకూరి రాంచందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామంలో పిచ్చి మొక్కలు , చెత్త తొలగింపు, కాలు వల పరిశుభ్రత, వివిధ అంశాలపై ప్రజలకు అవగాహ న తదితర కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రిన్సిపా ల్ వివరించారు. లంబడితండా సర్పంచ్ మాట్లాడు తూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారికి అన్ని విధాలా సహకరిస్తామన్నారు. గురిజాల సర్పంచ్ మాట్లాడు తూ, విద్యార్థులు సేవా భావాన్ని పెంపొందించు




కోవాలని పిలుపునిచ్చారు. తమ గ్రామానికి వచ్చి నందుకు ఉప సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేశారు. వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిం చాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కోరారు. గ్రామ సమస్యలు, అభివృద్ధి గురించి డేటా తయారు చేయండని మాజీ చైర్మన్ సూచించారు. గ్రామంలో ఏడు రోజులపాటు మంచి సేవా కార్యక్రమాలు చేపడతామని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రేష్మ వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినే టర్ ఎంఏ రేష్మ, సహాయ ఆచార్యులు డాక్టర్ ఏకాంబరం, తెలుగు అధ్యాపకులు డాక్టర్ కంబాల మురళీకృష్ణ, లంబడితండా సర్పంచ్ సాగర్ల లక్ష్మ ణ్, గురిజాల సర్పంచ్ వంగ రామన్న, లంబడి తండా ఉపసర్పంచ్ ప్రశాంత్, బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం ప్రదీప్ కుమార్, మాజీ చైర్మన్ కారుకూరి రామచందర్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు జావిద్, , విద్యార్థులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులకు జీవనభృతి అందజేయాలి

### బీడీ కార్మికుల డిమాండ్

**నిర్మల్ బ్యూరో, (జనంసాక్షి):** బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల కార్మి కులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా "చేయూత" పథకం ద్వారా జీవన భృతి అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రాజన్న డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా పాలనా




ధికారి కార్యాలయం ముందు యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడు తూ బీడీ పరిశ్రమ క్షీణిస్తున్నదని, నెలలో కొద్ది రోజులే పని లభిస్తోందని అన్నారు. జిల్లాలో సుమారు 20 వేల మంది కార్మికులకు జీవనభృతి అందడం లేదని, ముఖ్యంగా ప్యాకర్స్ మరియు నెలసరి కార్మికులు లబ్ధి పొందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రకటిం చిన రూ.4000 జీవనభృతి హామీ ఇప్పటికీ అమలు కాలేదని విమర్శిస్తూ, వెంటనే అమలు చేసి కార్మికులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల అరెస్టు

బెల్లంపల్లి, (జనంసాక్షి): బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న బీజేపీ నాయకులను సోమ వారం పోలీసులు అదుపులోకి తీసుకొని ముందస్తు అరెస్టు చేశారు. ఈసందర్భంగా బీజేపీ పట్టణాధ్యక్షురాలు దార కళ్యా ణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అని చెప్పి, ప్రజా వ్యతిరేక పాలన అందిస్తుందని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న బీజేపీ శ్రేణులను అరెస్టు చేయడం దారుణం అన్నారు. అరెస్టు అయిన వారిలో మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి కనకం విజయ్, ఎర్రోజు శ్రీనివాస్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల, సోషల్ మీడియా కన్వీనర్ తోటపల్లి ఓం సాయి, ధార రాజేష్, జస్వంత్ ఉన్నారు.



## నేడు కిసాన్ మేళా

బెల్లంపల్లి, (జనంసాక్షి): బెల్లంపల్లి పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం కిసాన్ మేళా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. కిసాన్ మేళాకు రైతులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకిసాన్ మేళాలో టెక్నికల్ సెషన్లు నిర్వహించబడతాయన్నారు. నవీన సాంకేతి కతలు, రైతులకు అందుబాటులో ఉన్న కొత్త సేవలు, పద్ధతులపై సమాచారం అందించబడుతుందన్నారు. వినూత్న రైతుల ఉత్పత్తులు, వివిధ కంపెనీల ఉత్పత్తుల ప్రదర్శన కోసం స్టాళ్లు చేయబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా ఇతర రైతులు కొత్త సాంకేతికతలు, సేవల గురించి అవగా హన పొందవచ్చన్నారు. రైతులు, ప్రైవేట్ కంపెనీలు ఏవైనా వినూత్న ఉత్పత్తుల ను ప్రదర్శించదలచిన ముందుగానే సమాచారం ఇవ్వాలన్నారు. మరిన్ని వివరాల కోసం 9381181253, 9553738368 నంబర్లలో సంప్రదించాలన్నారు.

## బాలికల భద్రతపై షీ టీం అవగాహన కార్యక్రమం




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్ , ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్రరంజన్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, బట్ పల్లి గ్రామము లో షీ టీం ఆధ్వర్యంలో బాలికలు, మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ షీ టీం ఇన్‌చార్జి ఏఎస్ఐ సునీత మాట్లాడుతూ, విద్యార్థినులకు, మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, ఆపద సమయంలో ఎలా స్పందించాలి, డయల్ 112 వినియోగం, సోషల్ మీడియా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ముందుకు సాగాలని, ఎలాంటి వేధింపులు ఎదురైన వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవరైనా సమస్యలకు గురైతే కాగజ్‌నగర్ షీ టీం నంబర్ 8712670565 కు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇన్చార్జి ఆనంద్ బాబు తో ఉపాధ్యాయులు, షీ టీం సభ్యులు బి.రమాదేవి, పాల్గొన్నారు.

## జీవంజి దీప్తికి గ్రూపు-2 ఉద్యోగం అసెంబ్లీలో ఆమోదం




**పర్వతగిరి (జనంసాక్షి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన ఇంటర్నేషనల్ పారా ఒలంపిక్ విజేత జీవాంజి దీప్తి కీ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రూప్ 2 ఉద్యోగం ఎట్టకేలకు అసెంబ్లీలో ఆమోదం తెలపడంతో పర్వతగిరి మండల వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో గ్రూప్ 2 ఉద్యోగం ఆమోదం తెలపడంతో ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ సమావేశాల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ అభ్యంతరాలు ఉంటే తెలుపమని అసెంబ్లీలో అడగడంతో ఎలాంటి అభ్యంతరాలు లేవని జీవంజి దీప్తి నిరుపేద,దినసరి కూలీ పనులు చేసే కుటుం బం నుండి వచ్చిందని పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికే కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రానికి దేశానికి గర్వకారణమని బిల్లును అసెంబ్లీ లో పెట్టడం హర్షనియమని,2024 లో పారా ఒలంపిక్ క్రీడలలో 400 మీటర్ల టి 20 విభాగంలో 55.06 సెకన్లలో పారా ఒలంపిక్ లో మొదటిసారి దేశానికి కాంస్య పతకం సాధించిందని ఆమె జీవితమే మనకు ఆదర్శం అని, కృషి తో నాస్తి దుర్భి క్షం" అనే వేద సూక్తికి దీప్తి జీవాంజీ నిదర్శనం అని సిర్పూర్ బిజెపి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు.తదుపరి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బిల్లు కు ఆమోదం తెలపడంతో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ బిల్లును పాస్ చేశా రు.ఈ సందర్భంగా దీప్తీ తల్లిదండ్రులు జీవంజీ ధనమ్మ యాదగిరి స్థానిక ఎమ్మె ల్యే కేఆర్ నాగరాజు సియం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## వేంపల్లి టింబర్ డిపోలో కలప అమ్మకం



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** కొమరం భీమ్ ఆసి ఫాబాద్ జిల్లా, కగజ్నగర్ మండలం, కగజ్నగర్ గ్రామ పరిధి లోని వేంపల్లి టింబర్ డిపోలో 24.03.2026 (మంగళవారం) ఉదయం 11.00 గంటలకు కలప అమ్మక కార్యక్రమం నిర్వహించబడనున్న ట్లు అటవీ శాఖ తెలియజేసింది. ఈ కలప అమ్మ కాన్ని జిల్లా అటవీ అధికారి శ్రీ నీరజ్ కుమార్ తిబ్రేవాల్, ఐఎఫ్ఎస్సి,ఫారెస్ట్ డివిజనల్ అధికారి కగజ్నగర్ ఎ.అప్పయ్య, ఏసిఎఫ్ ఆధ్వర్యం లో నిర్వహించబడుతుంది. అటవీ శాఖ నిబంధనల ప్రకారం ఈ అమ్మకం పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడుతుందని తెలిపారు. అర్హత కలిగిన కలప వ్యాపారులు, వినియోగదారులు ఈ అమ్మకంలో పాల్గొనవచ్చని, పాల్గొనే వారు ముందుగా నిర్ణయించిన షరతులు,నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అటవీ శాఖ సూచించింది. కలపరకాలు, పరిమాణం, వేలం విధానం, రిజిస్ట్రేషన్ వివరాల కోసం ఆసక్తి గల వారు వేంపల్లి టింబర్ డిపో కార్యాలయాన్ని సంప్రదిం చాలని తెలిపారు. అటవీ సంపదను సుస్థిరంగా వినియోగించడమే లక్ష్యంగా ఈ కలప అమ్మకాన్ని నిర్వహిస్తున్నామని, అందరూ సహకరించాలని అధికారులు కోరారు. తేదీ: 24.03.2026 సమయం: ఉదయం 11.00 గంటలకు స్థలం: వేంపల్లి టింబర్ డిపో, కగజ్నగర్ మండలం, కొంరంభీం ఆసిఫాబాద్ జిల్లా.

## జిల్లాలో ప్రశాంతంగా 'పది' పరీక్షలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సింగరేణి, గిరిజన ఆశ్రమ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, పర్యవేక్షణ ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలిం చారు. పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా పారదర్శకంగా, క్రమశిక్షణ తో నిర్వహించేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని సూచించారు. పరీక్షా కేంద్రాలలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలని, సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రాల్లోకి అనుమతించకూడదని స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులను పరీక్ష హాలులోకి అనుమతించే ముందు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, తహసీల్దార్ శ్రీనివాసులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముగ్గురు అన్నదమ్ముల విరాళం

**బచ్చన్నపేట (జనంసాక్షి):** బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో పోచమ్మ టెంపుల్ నిర్మాణానికి సామాజిక కార్యకర్త శ్రీనివాస గార్డెన్ యజమా ని మట్టి శ్రీనివాస్ ఆయన తమ్ముళ్లు మట్టి బాలరాజు. మట్టి నరేష్ స్థానిక సర్పంచ్ బేజాడి సిద్ధులతో కలిసి గుడి నిర్మాణానికి 25 వేల రూపాయలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో పాడిపంటలతో వర్ధిల్లాలని ఆ పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొల్ల కొండ నాగరాజు. జేరిపోతుల మధు. ముక్క నాగయ్య. పిడుగు యాదగిరి. సుంచు క్రాంతి. కొమ్ము నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఉనికి కోసమే ప్రతిపక్షాలు చౌకబారు విమర్శలు

- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- ప్రజా ప్రభుత్వం-ప్రజా బడ్జెట్ ను ప్రవేశ పెట్టింది
- ప్రజా బడ్జెట్ ను ప్రవేశపెట్టిన సీఎం, డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు



**స్టేషన్ ఘన్పూర్, మార్చి 23 (జనంసాక్షి) :** ప్రజా ప్రభుత్వం, ప్రజా బడ్జెట్ ను ప్రవేశ పెట్టిందని, ఉనికి కోసమే ప్రతిపక్షాలు చౌకబారు విమర్శలు చేస్తున్నాయని రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమా నికి ఊయోగపడే బడ్జెట్‌ను రూపొందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కకి మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధన్య వాదాలు తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంఅసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి దోహదడే బడ్జెట్ అని కొనియాడారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 3లక్షల 24వేల కోట్ల బడ్జెట్ లో సోషల్ సర్వీస్ పైన లక్షా 05వేల ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రెండవ సింహ భాగం అప్పులకు మిత్తిలు కట్టెం దుకే ఖర్చు అవుతున్నాయని అన్నారు. అలాగే 6గ్యారెం టీల అమలుకు 50వేల 713కోట్లు కేటాయిం చినట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం10ఏళ్ళు అధికారంలో ఉండి 8లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అన్నారు. గడిచిన 12ఏళ్లలో తెలంగా ణకు ఒక్క రూపాయి ఇవ్వని బీజేపీ కూడా బడ్జెట్ పై విమర్శ లు చేయడంవిడ్డురంగా ఉందని తెలిపారు. తెలం గాణ రాష్ట్రానికి చట్టబద్దంగా, న్యాయబద్దంగా వచ్చే వి కాకుండా అదనంగా ఒక్క రూపాయి అయినా ఇచ్చారో బీజేపీ మంత్రులు, ఎంపిలు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటూ సవతి తల్లి ప్రేమ చూపుతోందని విమర్శించారు. దేవాదుల పనుల ను పూర్తి చేస్తే 6లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని అన్నారు. ఒక్క స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోనే లక్షా 24వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూలు కు ంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, మున్సిప ల్ వైస్ చైర్మన్ నీల రాజమ్మ గట్టయ్య, మార్కెట్ డైరెక్టర్లు, మున్సి పల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత

- సర్పంచ్ రాజా జగత్ ప్రకాష్
- రాయపర్తిలో మెడికల్ క్యాంపు విజయవంతం

**నడికూడ, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల ఆరోగ్య, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని నడికూడ మండలం రాయపర్తి గ్రామ సర్పంచ్ తంగెళ్ల రాజా జగత్ ప్రకాష్ తెలిపారు. సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా పి హెచ్ సిలో సేవలను వినియోగించుకోవాలని కోరారు. వేలకు వేలు వెచ్చించి ప్రైవేటు హాస్పిటల్ కి వెళ్లి ఆర్థికంగా నష్టపోకుండా, ఆరోగ్య కేంద్రం లో పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకొని చికిత్స పొందాలని సూచించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడు తూ ముఖ్యమంత్రి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసరించి వైద్య శిబిరాల ను నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందించడమే వైద్య ఆరోగ్యశాఖ లక్ష్యమని ప్రజలు వినియోగిం చుకోవాలని కోరారు. అనంతరం పిహెచ్సి మెడిక ల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి మాట్లాడుతూ మెడికల్ క్యాంపులో 236 మందికి ఆరోగ్య పరీక్ష లు, సలహాలు, చికిత్సలు అందించడం జరిగిందని, 40 మంది గర్భిణీ స్త్రీలు, 11 మంది బాలింతలు



126 మంది ఎముకలు కీళ్ల వైద్య సదుపాయం పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీ వో రామకృష్ణ, గ్రామ ఉపసర్పంచ్ చెలుమల్ల సురేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పర్నేం మల్లారెడ్డి, స్పెషలిస్ట్ డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియకు సహకరించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఈఆర్వోలు
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

**హనుమకొండ ప్రతినిధి (జనంసాక్షి) :** ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జాబితా(ఎస్ఐఆర్ ) ప్రక్రియ పురోగతిపై జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియ జిల్లాలో 65.69 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తిచేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితా ను అందించాలని సూచించారు. మ్యాపింగ్ ప్రక్రియను జిల్లాలో విజయవం తంగా పూర్తి చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్



పూర్తి చేసేందుకు బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను ఇవ్వని రాజకీయ పార్టీల ప్రతినిధులు త్వరగా అందించాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశం లో పరకాల, హనుమకొండ ఈఆర్వోలు/ ఆర్డీవోలు డాక్టర్ కన్నం నారాయణ, రాథోడ్ రమేష్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ. వి. శ్రీనివాస్ రావు, అమరేందర్ రెడ్డి, శ్యాంసుందర్, ప్రవీణ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, రజనీకాంత్, సయ్యద్ ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్‌కు లొంగిపోయిన మోడీ ప్రభుత్వం

- అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం
- కామ్రేడ్ భగత్ సింగ్ 95 సంస్మరణ కార్యక్రమంలో లో న్యూ డెమోక్రసీ నేత రాచర్ల బాలరాజు పిలుపు



**వరంగల్ ఎంజీఎం, (జనంసాక్షి):** బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి అమరులైన కామ్రేడ్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్‌ల 95వ సంస్మరణ కార్యక్రమము గవి చర్ల క్రాస్ జంక్షన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి న్యూ డెమోక్రసీ ప్రజా సంఘాల నాయకులు హాజరయ్యారు. ముందుగా కామ్రేడ్ భగత్సింగ్ తదితరులను స్మరిస్తూ వారికి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదులపై భారత యువ కిశోరాలు కామ్రేడ్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులు దేశ స్వాతంత్రం కోసం పార్లమెంట్ పై బాంబులు వేసి ఇంకిలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారని వీరిని 1931 సంవత్సరంలో ఈ రోజున బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఉరితీసారని అన్నారు. 75 సంవత్సరాల క్రితం జరిగిన అధికార మార్పిడి లో నాటి బ్రిటిష్ వాడికంటే నేడు దేశంలో అనేక సామ్రాజ్య వాద దేశాలు తిష్ట వేసాయని ముఖ్యంగా అమెరికన్ సామ్రాజ్య వాదులు దేశంలోని సంపద ప్రజల శ్రమను దోచుకుంటున్నయని ఆయన విమర్శించారు. గత కాంగ్రెస్ పీవీ నరసింహారావు ప్రభుత్వము 1991 సంవత్సరంలో లినూతన ఆర్థిక విధానాలు అమలు చేసి దేశ ప్రజలకు ద్రోహం చేసిందని ఇటీవల మోడీ ప్రభుత్వం లిమధ్యంతర స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందంపైలి సంతకాలు చేసి కాంగ్రెస్ పార్టీ అడుగుజాడలలో నడుస్తూ మరోసారి దేశ ద్రోహానికి పాల్పడిందని ఆయన అన్నారు. ఇరాన్ దేశం , అన్వస్త్రాలు కలిగి ఉన్నాయని నేపంతో అమెరికా దాని దత్తపుత్రుడు అయిన జియోనిస్ట్ ఇజ్రాయిల్ ప్రభుత్వాలు కలిసి ఆ దేశంలో మారణ కాండ చేస్తున్నాయని ఆయన అన్నారు. పశ్చిమ ఆసియా ప్రాంతంలో తమ ఆధిపత్యాన్ని నిలబెట్టు కోవడానికి అమెరికా దాని మిత్ర రాజ్య కూటమి బరితెగించి దాడులు చేస్తున్నదన్నారు. గతంలో ఇరాక్ సిరియా లిబియా ఆఫ్ఘనిస్తాన్ దేశాలపై దాడి చేసి ఓటమి పొందిన అమెరికా కు ఇంకా బుద్ధి రాలేదన్నారు. ప్రపంచ అనుశక్తి కమిషన్ చైర్మన్ ఇరాన్ వద్ద అన్వస్త్రాలు లేవని ప్రకటించినప్పటికీ తమ డాలర్ ఆధిపత్యం కోసం అమెరికా పచ్చిమ ఆసియాలో మంటలు రేపిందన్నారు అమెరికా మిత్ర కూటమి మరియు రష్యా చైనా దేశాల మధ్య ప్రచ్ఛన్న వ్యాపార సామ్రాజ్యవాద ఆధిపత్య పోటీలో మూడవ ప్రపంచ దేశాలు సమిదలవుతున్నాయన్నారు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ శాంతి కోసం ఏర్పడిన ఐక్యరాజ్యసమితి సమాధి చేయబడిందన్నారు. అమెరికా దాని మిత్ర దేశాలు ఇరాన్ పై చేస్తున్న యుద్ధానికి వ్యతిరేకంగా సంఘీభావ ఉద్యమాలు చేయాలని, మోడీ ప్రభుత్వం అనుసరించే సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు గంధ్రతి హరిబాబు అధ్యక్షత వహించగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, పూసల సత్యనారాయణ, ప్రజా సంఘాల నాయకులు గద్దల ప్రభాకర్, ఎండి ఖాన్ ఏలియా, బండి వెంకటేశ్వర్లు, రాజు సుద్దాల వీరయ్య, ఎండి అక్బర్, ఇనుముల కృష్ణ, సాంబయ్య మంది నారాయణ మన్నె నారాయణ పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ సభ్యులకు రెబ్బెనలో ఘన సన్మానం



**రెబ్బెన, (జనంసాక్షి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులకు జిల్లా స్థాయిలో సముచిత స్థానం లభించడం పట్ల పార్టీ శ్రేణుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన చెన్న సోమశేఖర్, మోడం చిరంజీవి గౌడ్‌లకు రెబ్బెన మండల కేంద్రంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమం రెబ్బెన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసరి కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయ కులు వివిధ గ్రామాల పార్టీ శ్రేణులు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చెన్న సోమ శేఖర్, మోడం చిరంజీవి గౌడ్ మాట్లాడుతూ తమపై విశ్వాసం ఉంచి జిల్లా కార్యవర్గంలో అవకాశం కల్పించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ క్క, మాజీ జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్, నియోజకవర్గ ఇంచార్జ్ శ్యామ్ నాయ క్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో మండల, గ్రామ స్థాయిల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తామని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రకాష్‌తో పాటు రెబ్బెనమండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం



**ఆత్మకూరు, (జనంసాక్షి):** 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నామని డాక్టర్ కే. స్పందన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆరుగురు స్పెషలిస్ట్ వైద్య బృందాలు పాల్గొన్నారు. దంత వైద్య నిపుణులు, పిల్లల వైద్యులు, కంటి పరీక్షలు, జనరల్ మెడిసిన్ నిపుణులు పాల్గొని వైద్య సేవలు అందించనున్నారు. గత వారం నుండి ఏఎన్ఎమ్స్ ఇంటింటా ప్రచారం నిర్వహించినట్లు డాక్టర్ స్పందన తెలిపారు. ఇట్టి ఉచిత మెగా వైద్య శిబిరము విజయవంతం కోసం సిబ్బంది సమావేశం నిర్వహించి అన్ని గ్రామాల సర్పంచులకు ఆహ్వానాలు అందజేయడం జరిగింది. శిబిరానికి హాజరయ్యే ప్రజల కోసం టెంటు త్రాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమానికి సహకారం అందిస్తున్న ఆత్మకూరు గ్రామ సర్పంచ్ పాలకవర్గానికి మండల వైద్యాధికారి డాక్టర్ స్పందన కృతజ్ఞతలు తెలిపారు. మార్చి 24న వరల్డ్ టీబీ డే సందర్భంగా టీవీ వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించి న్యూట్రిషన్ కిట్స్ అందజేయబడునని వైద్యాధికారిని తెలిపారు.

## బాసర ట్రిపుల్ ఐటీపై మంత్రి జూపల్లి సమీక్ష



**నిర్మల్ బ్యూరో, (జనంసాక్షి):** బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల నిరసనలు, సెలవుల ప్రకటన తదితర అంశాలపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. క్యాంపస్ పరిస్థితులను వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, ఓఎస్డీ మురళీ దర్శన్ మంత్రికి వివరించారు. శాంతిభద్రతల దృష్ట్యా ముందస్తు జాగ్రత్తగా సెలవులు ప్రకటించినట్లు వీసీ తెలిపారు. విద్యార్థుల ప్రధాన డిమాండ్లు, ఆందోళనలకు దారితీసిన కారణాలను మంత్రికి వివరించారు. విద్యార్థులు ఆవేశానికి లోనుకాకుండా సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు. విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మౌలిక వసతులు, విద్యా ప్రమాణాల మెరుగుదలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదని స్పష్టం చేశారు. త్వరలోనే క్యాంపస్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకం కల్పించాలని సూచించారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం స్వయంగా క్యాంపస్‌ను సందర్శించి విద్యార్థులతో చర్చిస్తానని మంత్రి తెలిపారు.

## టేకుమట్ల అంగడి 25న వేలం

**టేకుమట్ల మార్చి 23 (జనంసాక్షి):** టేకుమట్ల మండల కేంద్రంలో ప్రతి బుధవారం పశువులు, కూరగాయల వారంతపు సంత (అంగడి) తేదీ 25.03.2026 బుధవారం రోజున వేలం పాట సర్పంచ్ శ్రీ మాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నాము. వేలం పాట నిర్వహణ టేకుమట్ల గ్రామ పంచాయితీ వద్ద నిర్వహించడం జరుగుతుంది. వేలం పాటలో పాల్గొనుటకు ఆసక్తి గల వారు ఇంటి పన్ను రసీదు, ఆధార్ కార్డు జిరాక్స్ తో పాటు రూ. 10000 డిపాజిట్ చేయాలని పంచాయతి కార్యదర్శి శివ తెలిపారు.


## అంబేద్కర్ నూతన కమిటీ



**ఆత్మకూరు, (జనంసాక్షి):** నీరుకుళ్ళ గ్రామంలో అన్ని వర్గాల ప్రజలతో అంబేద్కర్ నూతన కమిటీ రైతు వేదిక వద్ద ఎన్నుకోవడం జరిగినది. మేధావులు ,విద్యావంతులు, గవర్నమెంట్ ఎంప్లాయిస్, యువత, ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అందరు కలిసి ఉమ్మడిగా కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. అధ్యక్షులుగా నీలంరాజు, ప్రధానకార్యదర్శిగా ఆర్షం మధుకర్, ఉపాధ్యక్షులుగావంగేటి ప్రభాకర్, వెన్నపురెడ్డి నాగరాజు,కోశాధికారిగాపొనుగోటి సత్యనారాయణ, అసిస్టెంట్ కోశాధికారిగాఆర్షం కుమార్అన్నాదాత సంయుక్త కార్యదర్శి గాఆర్షం విక్రమ్, ప్రచార కార్యదర్శిలుగాఆర్షం సుధాకర్, శెనిగరం వీరన్న, కన్వీనర్ గా తడక నీరజ శ్రీనివాస్ సర్పంచ్ కో కన్వీనర్లగా ఆర్షం బలరాం మాజీ సర్పంచ్, కిన్నెర ప్రేమ్ చెందు ఉప సర్పంచ్ ఉడుత రాజేందర్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు గౌరవ సలహాదారులు ఆర్షం స్వామి హెల్త్ డిపార్ట్మెంట్, ఆర్షం రాజేంద్ర ప్రసాద్ టీచర్, ఆర్షం రాజ్ కుమార్ జర్నలిస్ట్, ఉడుత మహేందర్ మాజీ సర్పంచ్ మానగాని శంకర్ మాజీ ఎంపీటీసీ ఆర్షం శ్రీనివాస్ లెక్చరర్ ప్రైవేట్, గౌరవ అధ్యక్షులు అక్కల కుమార్ మాజీ సర్పంచ్, ఆర్షం సదానందం జర్నలిస్ట్, ఓదెల రమేష్ కాంట్రాక్టర్ పంచనేని రాజు, కోల రాజేందర్ జర్నలిస్ట్, వంగేటి వేణు, ఆర్షం రాజేందర్, మనగాని సాంబమూర్తి, ఈ కమిటీ 2026-2028 వరకు కొనసాగుతుంది అని తీర్మానము చేయడం జరిగినది. అధ్యక్ష కార్యదర్శి నీలం రాజు ఆర్షం మధుకర్ మాట్లాడుతూ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం అంబెద్కర్ గారు కళలను ఆశయాలను వారి చూపిన మార్గంలో ప్రతి ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల ప్రయాణించాలి. అదే విధంగా హక్కుల కోసం కుల నిర్మాణము కోసం పోరాడుదాం అయన రాసిన రాజ్యాగంమే మన బతుకులకు బంగారి బాట అన్నారు. ఈ కార్యక్రంలో నూతనంగా ఎన్నికోబడిన కమిటీతో పాటు యువత ప్రజలు మేధావులు అందరూ పాల్గొన్నారు .

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



**నిర్మల్ బ్యూరో, (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్లను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ మాట్లాడుతూ, అనుమతులు లభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా లు వెంట వెంటనే పూర్తి చేస్తూ ఉండాలని పేర్కొన్నారు. చివరిదశ పనులు మిగిలి ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేసి, గృహ ప్రవేశాలు చేపట్టాలని అన్నారు. వారం వారిగా ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు గృహ ప్రవేశాలు పూర్తి చేసిన ఇండ్ల వివరాలు, ఆయా దశల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల వివరాలు అధికారుల ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, హౌసింగ్ పిడి రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## అంగన్వాడీలో ఉచిత దుస్తుల పంపిణీ



కాటారం (జనంసాక్షి): కాటారం మండలం గుండ్రాత్ పల్లిలోని అంగన్వాడి కేంద్రంలో గ్రామ సర్పంచ్ తోటపెల్లి సావిత్రి ఆధ్వర్యంలో సోమవారం చిన్నారు లకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నపిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్వాడీ టీచర్ ఏ తల్లి వంటి వారన్నారు. వారిని ప్రేమగా చూసుకుంటూ ప్రాథమిక విద్యను అందించడంలో టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు, మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, చిన్నారుల ఆరోగ్య అభివృద్ధి, విద్యాభ్యాసానికి అంగన్వాడి కేంద్రాలు కీలక వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలని, చిన్నతనం నుంచే బడికి వెళ్లడం అలవాటు చేసుకోవాలనే సదుద్దేశంతో అంగన్వాడి కేంద్రాలు పని చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం అనంతరం నూతన గ్రామ సర్పంచ్, ఉపసర్పంచులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో సర్పంచ్ తోటపెల్లి సావిత్రి, ఉప సర్పంచ్ ఎనగంటి స్నేహలత, వార్డు మెంబర్లు రజిత, వివో సంధ్య, సీఏ భవాని, శ్రీనివాస్, సంతోషం దేవేందర్ రెడ్డి, మహేందర్, అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మి, ఆయా పోచక్క తదితరులు పాల్గొన్నారు.

## నిందితులకు కఠిన శిక్షలు విధించాలని కెవిపిఎస్ ఆధ్వర్యంలో ధర్నా



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 23(జనంసాక్షి): ఆదివాసీ హక్కుల సంఘాలు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట్ మండలం కొండపెల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ యువతీ ఆత్రం సమ్మక్క కులోన్మాదహత్యపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పరచాలని ,భాదితురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని ఐక్య సంఘాల నాయకులు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. దర్నాలో వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ఇటీవల కాలంలో ఆదివాసీ మహిళలపై కులోన్మాద దాడులు, హత్యలు, అత్యాచారాలు, అక్రమ రవాణా నేరాలు జరుగుతున్నాయి అని,ఈ దాడుల నేపథ్యంలో ఆదివాసీ సమాజం తీవ్ర ఆందోళనకు గురవుతున్నది అని,జిల్లాలో ఆదివాసులకు రక్షణ కరువైంది అని అన్నారు. తేది 15-03-2025 నాడు కెల్కారి జలపతి అనే ఆదివాసేతరుడు పెంచికల్ పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ యువతీ ఆత్రం సమ్మక్క ను ప్రేమ పేరుతో మోసగించి పెళ్ళిచెసుకోవాలని అడిగినందుకు గర్భవతి అయిన ఆత్రం సమ్మక్కను అత్యంత పాశవికంగా హత్య చేశాడు. కెల్కారి జలపతి,అతనికి సహకరించిన కుటుంబ సభ్యులు,వ్యక్తులపై యస్సీ యస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని,ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి సత్వరం దర్యాప్తు చేపట్టాలని ఆదివాసీ ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ ధర్నా కార్యక్రమంలో ఆత్రం సమ్మక్క కుటుంబ సభ్యులు, తుడుందెబ్బ నాయకులు బుర్స పోచయ్య, గోండ్వానా కోయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సోయం చిన్నయ్య,తలండి మధుకర్,కొలావార్ సేవా సంఘం అధ్యక్షుడు పిట్టల రామస్వామి, తెలంగాణ జన సమితి మంచిర్యాల జిల్లా నాయకులు నీరటి రాజన్న, ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట ఆనంద్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గేడం టీకానంద్, కెవిపిఏ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్,సిఐటియు జిల్లా అధ్యక్షురాలు త్రివేణి, టి ఏ జి ఎస్ జిల్లా అధ్యక్షురాలు కొరంగ మాల శ్రీ,సిఐటియు జిల్లా కార్యదర్శి జే రాజేందర్, జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణమాచారి,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గుడిసెల కార్తీక్,టి ఏ జి యస్ ఉపాధ్యక్షులు నైతం రాజు,పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, ఆత్రం లాలయ్య,ఆయా మండలాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దర్నా అనంతరం డిమాండ్ల పత్రాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీ కు అందజేశారు. అంశాలు ఆత్రం సమ్మక్క కులోన్మాదహత్య కేసు దర్యాప్తుకై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు కఠినంగా శిక్షించాలి అని, నిందితుడు కెల్కారి జలపతి, అతనికి సహకరించిన కుటుంబ సభ్యులను తక్షణం అరెస్టు చేసి విచారించాలి అని, బాధిత కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషియా, కుటుంబం లోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి అని,ఐదు ఎకరాల భూమి తక్షణం మంజూరు చేయాలి అని, ఆదివాసీ మహిళల భద్రత, రక్షణ కోసం ప్రత్యేక చట్టం అమలు చేయాలి అని, ఆదివాసీల అక్రమ రవాణా, హత్యలు, అత్యాచారాలు, దాడులు ఆపాలి అని, షెడ్యూల్ ఐదు చట్టాలైన పెసా,1/70,అటవి హక్కుల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి అని డిమాండ్ పత్రంలో పొందుపరిచారు.

## ఫకీర్ నాయక్ తండా అభివృద్ధికి రూ. 52 లక్షల నిధులు



కుబీర్, (జనంసాక్షి): నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని ఫకీర్ నాయక్ తండాను ఆదర్శ తండాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. తండాలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం మంజూరైన రూ. 52 లక్షల నిధులకు సంబంధించిన ఉత్తర్వులను మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ సోమవారం సర్పంచ్ క్రాంతి కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నారాయణరావు పటేల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పల్లెలు, తండాలు అభివృద్ధి చెందుతాయని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే ప్రాధాన్యత క్రమంలో నిధులను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. తండాలో వసతుల కల్పనకు ఈ నిధులు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.

## ధర్దేపల్లి శివాలయంలో అభివృద్ధి పనులకు భూమి పూజ

పాలకుర్తి (జనంసాక్షి) : మండలంలోని దర్దేపల్లి లోని పురాతన శివాలయం అభివృద్ధి పనులకు గ్రామ సర్పంచ్ గణపురం రేణుక- సురేష్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ గ్రామంలో పురాతన దేవాలయం శివాలయాన్ని దాతల సహకారంతో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని అన్నారు. ఆలయ అభివృద్ధి పనులకుయ గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్. కోదండ రామయ్య. ఇంద్రారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ ఆటోలకు మైకులు తప్పనిసరి చేయాలి

### 24వ డివిజన్‌లో ఆకస్మిక శానిటేషన్ తనిఖీ



వరంగల్ ఎంజీఎం, (జనంసాక్షి): స్వచ్ఛ ఆటోలకు మైకులు తప్పనిసరిగా అమర్చేలా చూడాలని నగర మేయర్ గుండు సుధారాణి శానిటేషన్ అధికారులను ఆదేశించారు.సోమవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్‌లో ఆకస్మికంగా పర్యటించిన మేయర్, శానిటేషన్ నిర్వహణ తీరును పరిశీలించారు. శుభ్రత కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మేయర్‌కు ఫిర్యాదు చేస్తూ, చెత్త సేకరణకు వచ్చే స్వచ్ఛ ఆటోలు తమ ప్రాంతానికి వచ్చినప్పుడు ముందుగా సమాచారం అందడం లేదని తెలిపారు. దీనిపై స్పందించిన మేయర్, ప్రతి స్వచ్ఛ ఆటోకు మైక్ ఏర్పాటు చేసి, తడి-పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.అలాగే చెత్త సేకరణలో ఎటువంటి జాప్యం లేకుండా ప్రతిరోజూ సమయానికి చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎం.హెచ్.ఓ డా. రాజేష్, సానిటరీ సూపర్వైజర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

### సేయింట్ క్లారేట్ పాఠశాలలో, అన్వాల్ డే.



పెంచికల్ పేట్ (జనంసాక్షి): పెంచికల్ పేట్ మండలం లోని సేయింట్ క్లారేట్ పాఠశాలలో, సోమవారం రోజున, వార్షికో త్సవంను పురస్కరించుకొని పాఠశాలలో, సాంస్కృతిక కార్యకలా పాలను నిర్వహించడం జరిగిందని, పాఠశాలలో ప్రిన్సిపాల్, ఫాదర్. సునీల్ అన్నారు.ఈ సందర్భంగా, విద్యార్థుల చే, ఉపన్యాసాలు, నృత్యాలు, చేపించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, సర్పంచ్ లు, చెప్పిడే. రవీందర్, భక్తు. రాంచందర్, షేక్. ఉస్మాన్, ఫాదర్, ల బృందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సామాజిక, ఆర్థిక, సర్వేను పర్యవేక్షణ చేసిన ముఖ్య ప్రణాళిక అధికారి



ఏటూరునాగారం, మార్చి 23 (జనంసాక్షి): మండలం లోని శంకరాజు పల్లి గ్రామం లో సోషియో-ఎకనామిక్ సర్వే నిర్వహించడం జరిగింది, ఈ సర్వే అనేది కుటుంబాల, గురించి, ఆదాయం, విద్య, వృత్తి, నివాస స్థితి మరియు జీవన పరిస్థితులపై సమాచారం సేకరించడానికి నిర్వహించే సర్వే, ఇది ప్రభుత్వాలకు సంక్షేమ పథకాలు , విధానాలను రూపొందించడానికి సహాయపడుతుంది.ఎం ప్రకాష్ ముఖ్య ప్రణాళిక అధికారి ములుగు, పర్యవేక్షణ చేసి పారదర్శికంగా నిర్వహించాలని అదేశించిన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య లాల్ నాయక్, ఎం రమేష్ బాబు, గణాంక అధికారులు యు లక్ష్మీనారాయణ డిప్యూటీ ఎస్ఓ, ఎంపిఎస్ఓ లు వంశీ, నాగరాజు, తిరుపతి, శ్రీనివాస్, ప్రసాద్ పాల్గొన్నారు.

## పాము కాటుకు మహిళ మృతి



భీమదేవరపల్లి (జనంసాక్షి): మండలంలోని కొత్తకొండ పరిసర ప్రాంతంలో పాము కాటుకు గురై ఓ మహిళ మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. కొత్తకొండ గ్రామానికి చెందిన పయ్యావుల రాజమ్మ (55) వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేది. సోమవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో ఆమె తన పొలానికి వెళ్లి ఆవులకు మేత కోసం మొక్కజొన్న చొప్ప కోస్తుండగా, మధ్యాహ్నం సుమారు 12:10 గంటల సమయంలో గుర్తుతెలియని పాము ఆమె కుడి చేతి మధ్య వేలు కాటేసింది. ఈ ఘటనను సమీపంలో ఉన్న బంధువు పయ్యావుల వెంకటేష్ గమనించి వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు అత్యవసర సేవల 108 అంబులెన్స్ ద్వారా రాజమ్మను వరంగల్‌లోని ఎం.జి.ఎం ఆసుపత్రికి తరలించారు. అయితే ఆసుపత్రికి చేరుకునేలోపే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆసుపత్రికి చేరుకున్న కుటుంబ సభ్యులు రాజమ్మ మృతదేహాన్ని చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు ఎవరిపైనా అనుమానం లేదని తెలిపారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# భగత్ సింగ్ రెవల్యూషన్ సంఘం అధ్వర్యంలో వీరులకు ఘన నివాళులు




**మంచిర్యాల , (జనంసాక్షి):** మంచిర్యాల జిల్లా మందమర్రి భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం ఆధ్వర్యంలో సోమవారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి పురస్కరించుకొని వీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రెవల్యూషన్ సంఘం అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్, వ్యవస్థాపకులు అనిల్ భగత్, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గండ్ల సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ లు కలిసి త్యాగ ధనులు రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ అజాద్, ఠాకూర్ రోషన్ సింగ్, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, సీనియర్ జర్నలిస్ట్ ఎండి మునీర్ ల చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గండ్ల సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ లు మాట్లాడుతూ మందమర్రి పట్టణానికి చెందిన భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం దశాబ్దనర కాలంగా అన్నదానం, మెగా రక్తదాన శిబిరాలు, అత్యవసర సమయంలో రక్తదానం, వైద్య శిబిరాలు, అనాథ మృతదేహాలకు అంతక్రియలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 50000కు పైగా నోట్ పుస్తకాలు, పదోవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, మండుటెండలు బాటసారిల కోసం చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ, విదేశీ ప్రతినిధులతో ఇంజినీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సులు, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర, ఓటు హక్కు పై 5లక్షల కరపత్రాల పంపిణీ, సామాజిక స్పృహతో సామాజిక సమస్యల పై స్పందిస్తూ అందరి హృదయాలను గెలుచుకున్నారని అన్నారు. అక్బర్ అనిల్ కలిసి భగత్ సింగ్ రెవల్యూషన్ సంఘం ఏర్పాటు చేసి నిర్వహించిన అనేక సేవా కార్యక్రమాలకు గాను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కలెక్టర్లు, మంత్రులు, ఎస్పీ ల చేతుల మీదుగా ఉత్తమ స్వచ్ఛంద సంస్థగా, ఉత్తమ స్వచ్ఛంద సేవకులుగా 25కు పైగా ఈ ప్రాంతానికి అవార్డులు రావడం జరిగింది అంటే ఎంతో గొప్ప విషయం అన్నారు. అనంతరం అనిల్ భగత్, అక్బర్ ఖాన్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అంటే పోరాట స్ఫూర్తి అని అన్నారు. దేశం కోసం బలిదానం చేసిన వీరుల త్యాగం మరువలేనిది అని అన్నారు. భారత్ ప్రజానికానికి త్యాగమూర్తులు ఇచ్చిన సందేశం విప్లవం అంటే బాంబులు తుపాకులు మాత్రమే కాదని విప్లవం అంటే మార్పు అని, విప్లవం అంటే అణచివేతులు, అక్రమాలను ప్రశ్నించడం అని అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ అజాద్, ఠాకూర్ రోషన్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి వీరులు మరణించి వందేళ్లు కావస్తున్నా దేశ యువతలో నేటికి సజీవంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజు, శ్రీనివాస్, జీడి సారంగం, ఎండి జుబేర్, జిలకర సంపత్, మండల రాజు, గడ్డం కృష్ణకాంత్, డి.జీ చొప్పదండి స్వామి, దూడపాక శ్రీనాథ్, మర్రి మహేష్, పాల్గొని నివాళులు అర్పించారు..

## అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్య గొంతు నొక్కలేరు

- కుబీర్ మాజీ ఎంపీపీ బోయిడి విఠల్
- అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా తెల్లవారుజామునే గృహ నిర్బంధం
- కాంగ్రెస్ సర్కార్ తీరుపై బీజేపీ నేత తీవ్ర ఆగ్రహం



**కుబీర్,మార్చి23,(జనంసాక్షి):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపునిచ్చిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకోవడంపై కుబీర్ మాజీ ఎంపీపీ బోయిడి విఠల్ తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం తెల్లవారుజామున 5:40 గంటలకే పోలీసులు ఆయనను ముందస్తుగా అరెస్టు చేసి, నివాసంలోనే గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా బోయిడి విఠల్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును రాజ్యాంగం కల్పించిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తోందని ధ్వజమెత్తారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా అడ్డుకోవడం ప్రభుత్వం యొక్క పిరికిపంద చర్య అని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇలాంటి నిర్బంధాలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ఎన్ని అరెస్టులు చేసినా ప్రజా సమస్యలపై బీజేపీ పోరాటం ఆగదని, రాబోయే రోజుల్లో ప్రభుత్వంపై ప్రజలే తిరగబడతారని హెచ్చరించారు.

## పోతన అభివృద్ధి పనులను పునరుద్ధరించండి

### ఆగిన అభివృద్ధి పనులను పరిశీలించిన బిఆర్ఎస్ శ్రేణులు



**పాలకుర్తి (జనంసాక్షి):** పోతన స్మారక మందిరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు అర్ధాంతరంగా ఆగిపోయిన పనులను పునరుద్ధరించాలని, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని బమ్మెర గ్రామంలో పర్యాటక నిధుల నుంచి చేపట్టిన అభివృద్ధి పనులు ఆగిపోవడంతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్. మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మానస పుత్రిక అయిన బమ్మెర పోతన స్మారక మందిరం అభివృద్ధి కోసం రూ. 7.50 కోట్లు మంజూరు చేసి అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి సంకల్పించారు. పాలకుర్తి. బమ్మెర. వల్మడి గ్రామాల్లో అభివృద్ధి పరిచేందుకు పర్యాటక శాఖ నుంచి రూ. 22.50 కోట్లు మంజూరు చేసి పనులు చేపట్టారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిధులు లేమి తో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పనుల పునరుద్ధరణ కోసం పట్టించుకోవడంలేదని అన్నారు. ఈ రెండున్నర సంవత్సరాల్లో పోతన స్మారక అభివృద్ధి పనులు చేయడంలో కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా ఆగిపోయిన పోతన అభివృద్ధి పనుల్లో వెంటనే పున ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఎల్లయ్య. బొబ్బల అశోక్ రెడ్డి. కారు పోతుల వేణు. పాలకుర్తి. కొండాపురం. మల్లంపల్లి సర్పంచులు కమ్మగాని విజయ. కిరణ్. పోశాల వెంకన్న. రాజ మహమ్మద్. వీరమనేని సోమేశ్వరరావు. గాదపాక కిరణ్. కమ్మగాని సుధాకర్. దాసరి మధు. తదితరులు పాల్గొన్నారు.



## పెన్షనర్ల అస్తిత్వంపై ముప్పు - మార్చి 25న దేశవ్యాప్తంగా బ్లాక్ డే..ఎంసి లింగన్న




**నిర్మల్ బ్యూరో, (జనంసాక్షి):** దేశంలోని రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల అస్తిత్వానికి ముప్పుగా మారే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలతో కూడిన వాలిడేషన్ యాక్ట్ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, 25న దేశవ్యాప్తంగా బ్లాక్ డేగా పాటించాలని పెన్షనర్ల సంఘాలు పిలుపునిచ్చాయి. సోమవారం పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సీ. లింగన్న తెలిపారు, ఈ చట్టం అమల్లోకి వస్తే దేశవ్యాప్తంగా దాదాపు 92 లక్షల మంది రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు, అలాగే లక్షలాది కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు తీవ్ర ప్రభావానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కావున మార్చి 25న బుధవారం ఉదయం 10:30 గంటలకు నిర్మల్ పెన్షనర్ల సంఘ భవనం వద్దకు పెన్షనర్లు పెద్ద సంఖ్యలో హాజరై, అక్కడి నుండి ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం పత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గొజ్జ జనార్ధన్, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎల్. గంగన్న, జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి, యూనిట్ బాధ్యులు కే. రమేష్, పి. జనార్ధన్, కే. బాలకృష్ణ, కే. శేషాద్రి, కమలాకర్, జిల్లా బాధ్యులు కే. పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## రాజీతో సమస్యను పరిష్కరించుకోండి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**జనగామ ప్రతినిధి, (జనంసాక్షి):** ఈ నెల 28వ తేదీ జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. సీపీ ఓ ప్రకటన చేస్తూ ఈ నెల 28, శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో, క్రిమినల్ కంపోం డబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబం ధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాలని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## తెలంగాణఉద్యమకారుడికి అండగా నాగుర్ల

ఆపదలో ఉన్న ఉద్యమకారుడికి అపన్న హస్తం..



**వరంగల్ ప్రతినిధి, (జనంసాక్షి) :** ఉద్యమకారులకు ఎప్పుడు అండగా ఉంటాన ని, ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతున్న తెలంగాణ ఉద్యమకారుడు కోట ప్రమోదును నాగూర్ల పరామర్శించి అండగా ఉంటానని అభయమించారు. ఈ సందర్భంగా నాగుర్ల మాట్లాడుతూ కష్టకాలంలో వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ఆపదలో ఉన్న వారికి ఎల్లప్పుడు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు భరోసాను కల్పించారు.నాగుర్ల వెంకటేశ్వర్లు ఆదేశానుసారం ఉద్యమకారుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సందెల సునీల్ ఆధ్వర్యంలో గీసుకొండ మండలం,గొర్రెకుంట గ్రామానికి చెందిన ఉద్యమకారు నికి ఉద్యమ కారులు కొంతమంది దాతలు ఆర్థిక సాయం అందించిన సహాయం మొత్తం రూ.38,016 జమ చేసి, ఇట్టి మొత్తాన్ని నాగుర్ల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఎం జి ఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తోటి ఉద్యమకారుడు అయిన కోట ప్రవీణ్ కి అందించారు. ఈ కార్యక్రమం లో ఉద్యమకారుల సంఘం నాయకులు గుర్రం రఘు, మిద్దెపాక విజయ్ తో పాటు పాల్గొన్నారు.

# బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీలకు సరిపడా నిధులు కేటాయించాలి

ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు అని అన్నారు. ఖాళీ పోస్టుల భర్తీ తదితర ఇంకా అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయి అని,వీటన్నింటినీ పరిష్కరించే విధంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిధులు పెంచాలని అంగన్వాడీ ఉద్యోగులు కోరుతున్నారు అని అన్నారు. ఐసిడిఎస్ను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎస్ఈపి-2020 చట్టాన్ని కూడా వ్యతిరేకిస్తూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తీర్మానం చేయాలని, రాష్ట్రంలో తెచ్చిన 2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలని, ప్రీ ప్రైమరీ పిఎంశ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే కొనసాగించడం ద్వారా ఐసిడిఎస్ రక్షణతో పాటు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జె రాజేందర్ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు రూ.18,000 ల వేతనాల పెంపు, ఇతర సమస్యలు పరిష్కరించే విధంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఐసిడిఎస్ కు నిధులు పెంచాలి అని,కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ.18,000ల వేతనం, పిఎఫ్ సౌకర్యం కల్పించాలి అని,ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా మార్చి 16 నుండి అంగన్వాడీ కేంద్రాలకు ఒకపూట బడిని వెంటనే నిర్ణయించాలి అని అన్నారు. మే 1 నుండి 31 వరకు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు ఇద్దరికి ఒకేసారి ఎలాంటి ఆటంకాలు లేకుండా మే నెలంతా సెలవులు అమలు చేయాలి అని,కేంద్రం తెచ్చిన ఎన్ఐపి-2020 చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేయాలి అని,2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలి అని,రాష్ట్రంలో ప్రీప్రైమరీ పిఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలి అని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు గ్రాట్యుటీ చెల్లించాలి అని,జీఓ నెం.14ను సవరించాలి అని,అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు ఉద్యోగ భద్రత కల్పించాలి అని,జీఓ నెం.80 వెంటనే సవరించాలి అని, 2024 జూలై 1 నుండి రిటైర్మెంట్ అయిన అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అందరికీ ఈ జీఓను వర్తింపజేయాలి అని,టీచర్స్కి రూ.2 లక్షలు, హెల్పర్స్కు రూ.1 లక్ష వెంటనే చెల్లించాలి అని,ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్ అమలు చేయాలి అని,24 రోజుల సమ్మె వేతనాలు, మినీ టీచర్స్ 11 నెలల ఎరియర్స్, 2021 జూలై, అక్టోబర్, నవంబర్ మూడు నెలల పిఆర్ సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలి అని,ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి అని,ఈ సమస్య పరిష్కారం కోసం తక్షణమే చర్యలు చేపట్టాలి అని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వెలిశాల క్రిష్ణమాచారి, జిల్లా నాయకులు ముంజం శ్రీనివాస్, తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు వనిత, రాజేశ్వరి,గంగామణి,జిల్లా కోశాధికారి వై అరుణ, సహాయ కార్యదర్శి జయగోల్దార్ నిర్మలా, వజ్రమ్మ, జిల్లా కమిటీ సభ్యులు అంజలి, ధనలక్ష్మి, షీలా, తోపాటు సెక్టార్ నాయకులు, ప్రాజెక్టు నాయకులు, జిల్లాలో ఉన్న అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**ఎంపీఓ పసరగొండ రవి**

**నల్లబెల్లి, మార్చి 23 (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపీఓ పసరగొండ రవి అన్నారు. సోమవారం మండలంలోని కొండాయిల్ పల్లె గ్రామంలో తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ క్షేత్ర పర్యటన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు తడి పొడి చెత్త నిర్వహణపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ జి సి కోఆర్డినేటర్ సూర్యకిరణ్, ఎస్ బి ఎం జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, సర్పంచ్ ఎరుకల స్వప్న, ఉప సర్పంచ్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రజిత, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, వార్డు సభ్యులు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## బడ్జెట్ కేటాయింపుల్లో మహిళా సంక్షేమానికి అన్యాయం

**నల్లబెల్లి, మార్చి 23 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్లో మహిళ సంక్షేమానికి అన్యాయం జరిగిందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త సుధా అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళ సాధికారీత అనేది మాటల్లోనే తప్ప బడ్జెట్లో కనిపించలేదని ఆరోపించారు. మహిళ సంక్షేమ పథకాలకు సరిపడ నిధులు కేటాయించకుండా మహిళలపై చిన్న చూపు చూడడం బాధాకరం అన్నారు. మహిళా ఉపాధి, ఆరోగ్య భద్రత, విద్య వంటి కీలక రంగాలలో స్పష్టమైన ప్రణాళికలు లేకపోవడం ఆందోళనను కలిగిస్తున్నాయన్నారు. అంగన్వాడి,ఆశ వర్కర్ల వేతనాల పెంపు ప్రస్తావన లేకపోవడం మహిళా కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జమున, యామని, కోమల, వెంకటమ్మ పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి

● **జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లాలోని పశుపోషకులు గాలికుంటు వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ ప్రచార రథాన్ని, కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ఒక అంటువ్యాధి కాగా, ఇది పికార్నో వైరస్ వల్ల సోకుతుందని తెలిపారు. ఈ వ్యాధి మన రాష్ట్రంలో ప్రధానంగా ఓ,ఏ,ఏఎస్ఐఏ-1 రకాల వల్ల వ్యాపిస్తుందని, ఈ వ్యాధి సోకిన పశువుల్లో మరణాల శాతం తక్కువగానే ఉన్నప్పటికీ, పాల దిగుబడి తగ్గడం, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గడం వంటి సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. ముఖ్యంగా సంకరజాతి పశువుల్లో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వ్యాధి లక్షణాలుగా పశువులకు అధిక జ్వరం (104ఎఫ్ - 106ఔఎఫ్), నోరు, కాళ్ల గిట్టల మధ్య బొబ్బలు, నోటి నుంచి చొంగ కారడం, పాలు తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. పశువులు మేత, నీరు తీసుకోక నీరసించి మరణించే ప్రమాదం ఉందన్నారు. ఈ వ్యాధి నివారణకు పశువుల పాకలను శుభ్రంగా ఉంచడం, 4 నెలల వయస్సు దాటిన దూడలు, పెద్ద పశువులకు ఏడాదికి రెండుసార్లు (ప్రతి 6 నెలలకు ఒకసారి) టీకాలు వేయించడం అత్యంత



ముఖ్యమని సూచించారు. వ్యాధి సోకిన పశువులను వెంటనే వేరుచేసి, పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రపరచి, నోటి పుండ్లకు బోరోగ్లిసరిన్ ఉపయోగించాలని తెలిపారు. వెంటనే సమీప పశు వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. ఈ సంవత్సరంలో కూడా ఉచిత టీకాల కార్యక్రమం కింద పశువైద్య బృందాలు ప్రతి గ్రామాన్ని సందర్శించి, 3 నెలల వయస్సు దాటిన గేదె, ఆవు జాతి పశువులకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు. రైతులు తప్పనిసరిగా తమ పశువులకు టీకాలు వేయించి, గుర్తింపుకోసం చెవిపోగు వేయించుకొని, వివరాలను భారత్ పశుదాన్ ఆప్ లో నమోదు చేయాలని కోరారు. జిల్లాలో గాలికుంటు వ్యాధి నిర్మూలనకు ప్రతి పశుపోషకుడు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, జిల్లా పశు సంవర్ధక శాఖ డిడి డా.కుమారస్వామి, ఏడీ డా.గోపాలకృష్ణ, పశు వైద్యులు పాల్గొన్నారు.

## ఉద్యమాలను అణగదొక్కాలని చూస్తే ప్రజలు ఊరుకోరు

**అక్రమ అరెస్ట్ లతో భయపడం**

**బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు చెల్పూరి వెంకన్న**

**గూడూరు,మార్చి23(జనంసాక్షి):** అక్రమ అరెస్ట్ లు చేసి ఉద్యమాలను అణగదొక్కాలని చుస్తే ప్రజల్లో అసంతృప్తి మరింత పెరుగుతుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు చెల్పూరి వెంకన్న హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు రామచంద్ర రావు ఆదేశాల మేరకు చలోఅసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న బీజేపీ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేశారు.అరెస్ట్ ఐన వారిలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు చెల్పూరి వెంకన్న, మండల అధ్యక్షులు రాసమల్ల వెంకటేశ్వర్లు,జిల్లా కార్యవర్గ సభ్యులు పడాల నాగరాజు,వార్డు సభ్యులు వాంకుడోత్ మైబు, శ్రీనివాస్,దేశు వినోదసురేష్,మండల నాయకుడు కోరే అనిల్ ఉన్నారు.ఈసందర్భంగా చెల్పూరి వెంకన్న మాట్లాడుతూ ఆరు గ్యారంటీల హామీతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం,ఒక్క హామీని అమలు చేయకుండా



పబ్బం గడుపుతూ తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన రేవంత్ సర్కార్ మెడలు వంచే దిశగా చలో అసెంబ్లీ ముట్టడికి బయలు దేరుతున్న బీజేపీ నాయకులను, కార్యకర్తలను ముందస్తుగా అరెస్ట్ లు చేయడం బాధాకరమని అన్నారు.అరెస్ట్ లతో బయపడ మని, అక్రమ అరెస్ట్ లు,లాటీలు,తూటాలు ఉద్యమా లను ఆపలేవని,ఎన్ని కేసులు పెట్టిన,ఎన్నిసార్లు అరెస్టులైన ఈ ధర్మపోరాటం కొనసాగుతూనే ఉంటుం దని హెచ్చరించారు.తెలంగాణాలో భారతీయ జనతా పార్టీ అధికారమే ఎజెండగా పని చేస్తామని అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు, పెండింగ్ ఫైళ్లను తక్షణమే పరిష్కరించాలి

తమకు పూర్వం ఎటువంటి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని తమ సమస్య పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. మహబూబాబాద్ మండలం శనిగపురం గ్రామానికి చెందిన ఉప్పలయ్య తనకు శనిగపురం గ్రామ శివారులో ఉన్న సర్వే నెంబర్లలోని భూమిని ఆన్ లైన్ చేసి తనకు కొత్త పట్టా పాసుపుస్తకము ఇప్పించగలరని అన్నారు. మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామానికి చెందిన కె.వెంకటాద్రి 2023 సంవత్సరంలో ప్రమాదం జరిగి కుడి కాలు, చేయి విరిగిందని తనకు సదరం ద్వారా జారీచేసిన సర్టిఫికేట్ ద్వారా వికాలాంగుల పించను ఇప్పించగలరని కోరారు. గార్ల మండల కేంద్రానికి చెందిన సుందర్ తాను పుట్టుకతోనే వికాలాంగుడినని తాను చిన్నపాటి ఉద్యోగంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉన్నదని తనకు గార్ల మండల కేంద్రంలో సి.ఎస్.సి కేంద్రానికి అనుమతించి తన కుటుంబం ఆర్థికంగా తోడ్పాటు అందించాలని కోరారు. ప్రజావాణి లో వచ్చిన 146 దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

3 కిలోల వాట్ వరకు సౌర వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవచ్చని, దీని ద్వారా నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందే అవకాశం ఉందన్నారు. అర్హులైన గృహ వినియోగదారులు అధికారిక వెబ్సైట్ www.pmsuryaghar.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అలాగే స్థానిక డిస్కం కార్యాలయాలు లేదా టీజీఆర్ఈడీసో హెల్ప్డెస్క్ను సంప్రదించి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, రెడ్కో డీఎం మహేందర్ రెడ్డి, ఆర్డీఓ హరికృష్ణ, విద్యుత్తు శాఖ టెక్నికల్ డీఈ జగదీష్ పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ కుటుంబానికి పరామర్శ

● **ఎంపీ పోరిక బలరాం నాయక్**



**గూడూరు, మార్చి23 (జనంసాక్షి):** ఇటీవల అనారోగ్యంతో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని మచ్చర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని తర్యా తండాకు చెందిన జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగా సోమవారం మానుకోట ఎంపీ పోరిక బలరాం నాయక్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి అయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి,ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకొన్నారు.వారితో పాటు గూడూరు మెజర్ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్,చిట్టే వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ చంటి స్వామి,మాధవపెద్ది అమరేందర్ రెడ్డి,ఎండీ రసూల్,వార్డు సభ్యులు గార్లపాటి శిరీష రాజేష్ ,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ ప్రైవేట్ పాఠశాలలో ఎంఈవో సందర్శన

**'జనం సాక్షి' కథనానికి స్పందన...**

**చెన్నారావుపేట, మార్చి 23 (జనం సాక్షి):** చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్ ప్రైవేట్ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారిని మానుపాటి పాపమ్మ సందర్శించారు. సోమవారం 'జనం సాక్షి' దినపత్రికలో ఒంటిపూట బడులు ప్రైవేటు పాఠశాలకు వర్తించవా... అని వచ్చిన కథనానికి ఆమె వెంటనే స్పందించారు. సోమవారం పాఠశాలను సందర్శించి ప్రతిరోజు ఒంటిపూట బడులను నిర్వహించాలని ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డికి సూచించారు. ఒకవేళ రెండు పూటల పాఠశాలలో తరగతులను నిర్వహిస్తే విద్యాశాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మొండి బకాయిల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించండి

- **నగరంలో ఆకస్మిక క్షేత్ర స్థాయి పన్ను వసూళ్ల పరిశీలన**

**వరంగల్ ఎంజీఎం, మార్చి 23(జనంసాక్షి):** మొండి బకాయిల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్/జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగర పరిధిలోని 48, 49, 50, 51 డివిజన్లలో క్షేత్ర స్థాయిలో పర్యటించిన కలెక్టర్, పన్ను వసూళ్ల తీరును ప్రత్యక్షంగా పరిశీలించి సమర్థవంతంగా అమలు చేయడానికి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయంలోని ఈ-సేవ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, పన్ను చెల్లింపుల ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. ప్రతిరోజూ ఎంత మొత్తంలో వసూళ్లు జరుగుతున్నాయి, ఏ సమయాల్లో సేవలు అందిస్తున్నారు వంటి అంశాలపై విచారించారు. 51వ



డివిజన్‌లో రెవిన్యూ అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి పన్ను వసూళ్ల విధానాన్ని పరిశీలించారు. 50వ డివిజన్‌లో పర్యటించిన సందర్భంలో, సంబంధిత డివిజన్లకు చెందిన బకాయిల జాబితా, ఇప్పటివరకు జరిగిన వసూళ్ల వివరాలు, ఇంకా వసూలు చేయాల్సిన బకాయిల జాబితా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ జాబితాను ఆధారంగా తీసుకుని, బిల్ కలెక్టర్లు ప్రతి 20 అస్సెస్మెంట్ ల చొప్పున విభజించి వసూళ్లను చేపట్టాలని తెలిపారు. అలాగే, పి.ఓ.ఎస్ యంత్రాలను వినియోగంలో ఉంచి, ప్రజలు స్థానికంగానే పన్నులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలోని ప్రతి గృహం నుంచి పన్నులు చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. 49వ డివిజన్‌లో పర్యటించిన సందర్భంగా ఒకే ఇంటికి రెండు లేదా మూడు హౌస్ నంబర్లు ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వాటిని తక్షణమే సరిచేయాలని అధికారులను ఆదేశించారు. 48వ డివిజన్‌లో సుమారు 900 గృహాల నుంచి పన్ను వసూళ్లు చేపట్టాలని సూచిస్తూ, కొన్ని డివిజన్లలో రూ. లక్షల్లో బకాయిలు ఉన్నాయని తెలిపారు. లక్ష్యాలను సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా పనిచేస్తూ, ప్రతిరోజూ వార్డులో కనీసం రూ. 3 లక్షల వసూళ్లు సాధించాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, ఆర్ఐ అనిల్ కుమార్, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్

- **ఫిర్యాదారులతో సఖ్యతగా మెలగాలని సూచన**

**భీమిని మార్చి 23 (జనంసాక్షి) :** భీమిని పోలీస్ స్టేషన్ను సోమవారం సాధారణ తనిఖీలో భాగంగా బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ తనిఖీ చేశారు ఈ తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్లో జనరల్ డైరీ పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో సఖ్యతగా మెలగాలని వారి ఫిర్యాదును సావధానంగా విని వారికి సహాయాన్ని అందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో పోలీసులపై పోలీసు వ్యవస్థపై నమ్మకం పెరిగేలా ప్రజలతో సత్సంబంధాలను కలిగి ఉండాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఏసీబీ వెంట తాండూరు సిఐ దేవయ్య భీమిని పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ప్రచార రథం ప్రారంభం

**నిర్మల్ బ్యూరో, మార్చి23 (జనంసాక్షి) :** గాలికుంటు వ్యాధి నివారణ టీకాలకు సంబంధించి జిల్లాలోని రైతులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటుచేసిన ప్రచార వాహనాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, సోమవారం కలెక్టరేట్ ప్రాంగణంలో జెండా ఊపడం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులందరూ తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించేలా ఈ ప్రచార రథం ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, పశువైద్య అధికారి బాలిగ్ అహ్మద్, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



**మంగపేట మార్చి 23 (జనంసాక్షి) :** మండలంలోని బోరు నరసాపూర్ గ్రామానికి చెందిన కురుసం చిన్నక్క అనారోగ్య సమస్యలకు మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు మృతురాలు చిన్నక్క ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం జిల్లా నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి, మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు చిన్నక్క కుటుంబ సభ్యులకు 4 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రావుల రమణ, పార్టీ నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, మూగల రమేష్, మన్నెం వెంకటేశ్వర్లు, సుంకోజు ప్రశాంత్, బిల్లుటి భాస్కర్, సాధనపల్లి సమ్మయ్య, జిమడ ప్రశాంత్, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ గుడివాడ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల అరెస్టు



భూపాలపల్లిలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డిని అరెస్టు చేస్తున్న దృశ్యం



పెద్దవంగరలో అరెస్టయిన బీజేపీ మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరా చారి



స్టేషన్ ఘన్‌పూర్‌లో బీజేపీ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు



రేగొండలో మండలాధ్యక్షులు విష్ణుయాదవ్‌ను అరెస్టు చేసిన దృశ్యం



గోవిందరావుపేటలో బీజేపీ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు



టేకుమట్లలో బీజేపీ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసులు బీజేపీ నాయకులను అర్ధరాత్రి సమయంలో హౌస్ అరెస్టు చేశారు.

**జనంసాక్షి-విలేకరులు**



మంగపేటలో బీజేపీ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

# లోకిని రాజు సేవలు అభినందనీయం

**ఆదివాసీ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి**

**ములుగు/వెంకటాపూర్, మార్చి23(జనం సాక్షి):** పూలే, అంబేద్కర్ ఆలోచనలను పుణికి పుచ్చుకొని రాజ్యాంగ పరంగా రావలసిన హక్కుల కోసం ఆదివాసి ఎరుకల పక్షాన నిలబడి నిరంతరం పోరాడుతున్న లోకిని రాజు సేవలు అభినందనీయమని ఆదివాసి ఎరుకల సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి అన్నారు. సోమవారం వెంకటాపూర్ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. లోకిని రాజు సామాజిక సేవలను గుర్తించి ఆదివారం ఖమ్మం వేదికగా మొగిలి, ఎన్ఎస్ ఎంటర్టైన్మెంట్ అసోసియేషన్ చేతుల మీదుగా స్వర్ణ నంది ఉగాది పురస్కార అవార్డు తీసుకోవడం ఎరుకల జాతికి గర్వకారణం అని పేర్కొన్నారు. గత 25 సంవత్సరాల నుండి, ఆదివాసి తెగల కోసం ఆదివాసీలకు, ఆదివాసి ఎరుకల తెగకు ఏ సమస్య వచ్చిన పరిష్కారం అయ్యేంతవరకు అండగా నిలబడే గొప్ప వ్యక్తి గా రాజుకు పేరుందన్నారు. ఎరుకల నాంచారమ్మ జాతరను 8 సంవత్సరాల నుండి ప్రతి ఏటా జరిపించి ఎరుకల కులస్తులను ఏకం చేశాడన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రాజు చేస్తున్న సేవలను గుర్తింపు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు ముమ్ముందు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి ఎరుకల ఆత్మ గౌరవాన్ని దశదిశల చాటాలని ఆకాంక్షించారు.

## భగత్ సింగ్‌ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

**కేయూ పరిశోధక విద్యార్థి దొగ్గేల తిరుపతి**



**రేగొండ, మార్చ్ 23( జనం సాక్షి):** భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల దేశభక్తి, త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత దేశ ఔన్నత్యాన్ని కాపాడాలని కాకతీయ యూనివర్సిటీ పీహెచ్డీ పరిశోధన విద్యార్థి దొగ్గేల తిరుపతి అన్నారు. భారతదేశ విప్లవ వీరులైన భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దేవ్ లను ఉరి తీసిన రోజు మార్చి 23,1931 షాహిద్ దీవాస్ ను పురస్కరించుకొని సోమవారం భాగిర్తిపేట ప్రభుత్వ పాఠశాలలో ముగ్గురి వీరుల చిత్రపటాలకు పూలమాలవేసి వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండా శ్రీనివాస్ అధ్యక్షత వహించగా.. తిరుపతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వతంత్రం కోసం తమ ప్రాణాలను తృణ ప్రాయంగా పెట్టి అమరులయ్యారని వారి వీరత్వాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇంద్రసేనారెడ్డి, వేల్పుల రాజు, భాగ్యలక్ష్మి, కల్పన, ప్రతిభా భారతి, శివకుమార్, ఆఫీస్ కోఆర్డినేట్ రఘు, మధ్యాహ్నం భోజన నిర్వాహకురాలు లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడు నెలల రేషన్ పంపిణీకి డీలర్లు సిద్ధంగా ఉండాలి

**కాటారం తాసిల్దార్ నాగరాజు**

కాటారం మార్చ్ 23 ( జనం సాక్షి):

మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు రేషన్ డీలర్లు సిద్ధంగా ఉండాలని కాటారం తాసిల్దార్ నాగరాజు పేర్కొన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో రేషన్ షాప్ డీలర్లు, జిపిఓలు, ఆర్ఐ, డిటిలతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తాసిల్దార్ సమావేశాన్ని నిర్వహించారు. డీలర్‌ల పాత్రను వివరించి, పిడిఎస్ బియ్యం పంపిణీ, డీలర్లకు ఇచ్చిన సూచనల గురించి చర్చించారు. వినియోగదారుల నుండి ఎటువంటి ఫిర్యాదులు రావద్దని, డీలర్లు టైమ్ టేబుల్ ప్రకారం దుకాణాన్ని నిర్వహించాలని, షాప్ స్థానం అధీకృత చిరునామా ప్రకారం నిర్వహించాలని, రేషన్ షాప్ ల ముందు నేమ్ బోర్డు, టైమ్ టేబుల్, స్టాక్ క్లోజింగ్ బ్యాలెన్స్‌ను తెలిపాలని సూచించారు.